నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
3.8.2025

## ఆదివారం అనుబంధం



హిందూ సంప్రదాయం

## వరలక్ష్మీ వ్రతం

## చైర్మన్‌తో ముఖాముఖి



**నేరం జరిగిన ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా, వేగంగా సాక్ష్యాలు సేకరించేందుకు వీలుగా రాచకొండ పోలీసులకు మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ అందుబాటులోకి వచ్చిందని వార్తలు వస్తైన్నాయి. దీని వ్ల పోలీసు విచారణలు మరింత వేగవంతంగా జరుగుతాయని ఆశించవచ్చు. మరి దీని ప్రత్యేక తలు ఏంటో వివరించగలరా? సార్**

**– మండా కురిటి రామలక్ష్మి, సికింద్రాబాద్**

అవును రామలక్ష్మిగారూ.. పోలీసులకు అందుబాటులోకి వచ్చిన మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ ద్వారా డిజిటల్, వేలు, కాలి ముద్రలు, నార్కోటిక్, పేలుడు పదార్థాలు, ఇతర ఏ రకమైన ఆధారాలైనా పోలీసులు మరింత నాణ్యంగా, అత్యాధునిక పద్ధతుల్లో సేకరించేందుకు ఇది చాలా ఉపయోగపడుతుందిజ ఇది ఖచ్చితంగా పోలీసు విచారణషలకు ఆధారాల సేకరణకు ఉపయుక్తం అవుతుందనటంలో సందేహం లేదు .గతేడాది అమల్లోకి వచ్చిన నూతన నేర న్యాయ చట్టాల కు అనుగుణంగా కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని పోలీస్ యూనిట్లకు ఈ మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్లను అందిస్తోంది. ఈ వాహనం ఒక మినీ ఫోరెన్సిక్ ల్యాబోరేటరీలా కనిపిస్తుంది. భారీ పేలుడు, హత్య, డ్రగ్స్ రవాణా, అత్యాచారం, దాడు లు ఇలా నేరం ఏదైనా ఆధారాలు సేకరించడానికి అవకాశముంటుంది. డిజిటల్గా ఉండే సాక్ష్యాలను సేకరించడానికి వాటికి సంబంధించిన పరికరాలుంటాయి. శిక్షణ పొందిన ఫోరెన్సిక్ ఆఫీసర్, ఫొటోగ్రాఫర్, వీడియోగ్రాఫర్, డ్రైవరు ఇతర సిబ్బంది ఉంటారు.నేరం జరిగిన ప్రాంతాల్లో మనకు కొన్ని ఆధారాలు అసలు కంటికే కనిపించవు. ఇలాంటి వాటిని గుర్తించే మోడ్రన్ లైట్లు, తదితర ఉపకరణాలుంటాయి. సేకరించిన ఆధారాలను అత్యాధునిక విధానాల్లో భద్రపరిచి ల్యాబ్కు పంపేందుకు ఫ్రిడ్జ్, ఇతర అధునాతన వ్యవస్థ వ్యాన్లో ఉంది. నేరం జరిగిన ప్రాంతాన్ని, సేకరించిన సాక్ష్యాలను ఎక్కడి నుంచైనా చూసేందుకు ఈ వాహనానికి ప్రత్యేకంగా నాణ్యమైన కెమెరా ఉంది. కొన్ని ఆధారాలను అప్పటికప్పుడు అనాలసిస్ చేయడానికి అవసరమైన కెమికల్స్, టూల్స్ వ్యాన్లో ఉంటాయి.నేర స్థలానికి త్వరగా చేరుకోవడం : మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్లు నేర స్థలానికి త్వరగా చేరుకోవడం ద్వారా, సాక్ష్యాలను సేకరించే సమయాన్ని తగ్గిస్తాయి. ఇవి ఫోన్ లు, ల్యాప్టాప్లు, మరియు ఇతర డిజిటల్ పరికరాలను విశ్లేషించడానికి అవసరమైన అన్ని ఎలక్ట్రానిక్ పరికరాలను కలిగి ఉంటాయి. ఈ వ్యాన్లను నిర్వహించడానికి, సాక్ష్యాలను సేకరించడానికి ట్రైనింగ్ పొందిన నిపుణులు ఉంటారు. డిజిటల్ సాక్ష్యాలను సేకరించి, వాటిని విశ్లేషించడానికి అధునాతన సాఫ్ట్వేర్లను ఉపయోగిస్తాయి.

మొబైల్ ఫోరెన్సిక్ డేటా పరిమాణం, సంక్లిష్టత కారణంగా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ వంటి సాంకేతికతలు సాక్ష్యాలను గుర్తించడంలో, విశ్లేషించడం, నివేదికలను రూపొందించడంలో సహాయపడతాయి. ఆర్టిఫిషియల్ మెషిన్ లెర్నింగ్ ఎన్ఎల్పీ (నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్) వంటి సాంకేతికతలు డేటాను మరింత సమర్థవంతంగా విశ్లేషించడానికి ముఖ్యమైన సాక్ష్యాలను గుర్తించడానికి ఎంతో సహాయపడతాయి. ఫోటోలు, వీడియోల నుంచి వ్యక్తులను గుర్తించడానికి, అలాగే అనుమానితులను ట్రాక్ చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. డేటాలో దాగి ఉన్న నమూనాలను గుర్తించగలదు, ఇది నేర పరిశోధనలో సహాయపడుతుంది. మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ ఎఫైర్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా, తెలంగాణ ప్రభుత్వం అత్యాధునిక మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్ కేటాయించారు ఇందులో అత్యాధునిక క్లూస్ పరికరాలు ఉన్నాయని, నేరస్థుల గుర్తింపు మరింత శాస్త్రీయంగా జరగతుందని పోలీసులు భావిస్తున్నారు.

**పెట్టుబడులు పెట్టాలని చాలా మందికి ఉంటుంది. కానీ ఎందులో పెట్టాలో అర్థం కాదు. పెట్టిన డబ్బులకు సరైన రాబడి వస్తుందో రాదోనని కొందరు.. డబ్బులు పోతాయేమోనని ఇంకొందరు.. అందులో పెట్టే బదులు బయట వడ్డీలకు తిప్పుకుందామని కొందరు ఇందులో చేరేందుకు ఆసక్తి చూపించకపోతున్నారన్నది వాస్తవం. కానీ బ్యాంక్ ఎఫ్డీలకు మించి రాబడి అందించే ఆర్బీఐ సేవింగ్స్ బాండ్ల గురించి వివరాలు చెప్పండి సార్.**

**కె. లలిత, కాకినాడ**

అవును లలితగారూ.... ఇండియా పోస్ట్ ఎల్ఐసీ , ఇన్సూరెన్స్ సహా ఇతర ఆదాయం పొందే పథకాలు తో ప్రభుత్వ బ్యాంకుల నుంచి ఫిక్స్డ్ డిపాజిట్లు ఆఫర్ చేస్తుంటుంది. ఇంకా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి కూడా సావరిన్ గోల్డ్ బాండ్లతో పాటు.. ఫ్లోటింగ్ రేట్ సేవింగ్స్ బాండ్ను ఆఫర్ చేస్తుంది. ఇది ప్రభుత్వ హామీ ఉన్న గొప్ప పథకాల్లో ఒకటిగా చెప్పొచ్చు. అయితే ఇక్కడ ఏడేళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అంటే డబ్బులు పెడితే ఏడేళ్ల తర్వాతే మీ చేతికి వస్తాయని చెప్పొచ్చు. ఇక ప్రతి 6 నెలలకు ఓసారి మాత్రం వడ్డీ చెల్లిస్తుంది. ప్రస్తుతం ఇందులో వడ్డీ రేటు 8.05 శాతంగా ఉంది. ఇది ఇప్పుడు చాలా ప్రముఖ బ్యాంకుల్లో ఫిక్స్డ్ డిపాజిట్ వడ్డీ రేట్లకు మించి ఉందని చెప్పొచ్చు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు డిపాజిట్ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నప్పటికీ ఈ వడ్డీ రేటు మాత్రం స్థిరంగానే ఉంది. దీంతో దీర్ఘకాలంలో మంచి రాబడి అందుకోవచ్చు. ఈ పథకం వడ్డీ రేటు ఇండియా పోస్ట్ అందిస్తున్న నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్తో లింక్ అయి ఉంటుంది. ఆ పథకం వడ్డీ రేటు 7.70 శాతంగా ఉండగా.. దానిపై అదనంగా 0.35 శాతం దీనిపై అందిస్తుంది. అలా 8.05 శాతం వడ్డీ రేటు ఉంది. ఇక ప్రతి 6 నెలలకు ఓసారి ఈ వడ్డీ రేట్లను సవరిస్తారు. అప్పటికీ కూడా నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వడ్డీ రేటు ఎంత ఉంటే దానిపై అదనంగా 0.35 శాతం దీనికి వర్తిస్తుందని గుర్తుంచుకోవాలి.

ప్రస్తుతం చాలా వరకు టాప్ బ్యాంకుల్లో ఎఫ్డీలపై వడ్డీ రేట్లు 7 శాతానికి అటుఇటుగానే ఉన్నాయి. ఇక్కడ మాత్రం అంతకంటే చాలా ఎక్కువే ఉంది కాబట్టి జనాలు ఆసక్తి ఎక్కువ చూపిస్తున్నారని చెప్పొచ్చు. ఈ ఆర్బీఐ బాండ్ల కోసం ఎస్బీఐ, హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ వంటి ప్రముఖ బ్యాంకుల్లోనూ ఆన్లైన్ ద్వారా సంప్రదించొచ్చు. కచ్చితంగా పాన్ కార్డు సమర్పించాలి. ఇక ఇందులో కనీసం రూ. 1000 నుంచి ఇన్వెస్ట్ చేయొచ్చు. గరిష్ట పరిమితి లేదు. అంటే ఎంతైనా పెట్టుబడి పెట్టొచ్చు. అయితే ఇక్కడ వడ్డీ ఆదాయంపై టాక్స్ వర్తిస్తుంది. ఇంకా టీడీఎస్ వర్తించదు. లాకిన్ పీరియడ్ కంటే ముందు డబ్బుల్ని తీసుకునేందుకు వీలుండదు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో సీనియర్ సిటిజెన్లకు మాత్రం ఈ అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్ రిస్క్ లేకుండా.. దీర్ఘకాలంలో ప్రభుత్వ మద్దతుతో స్థిర ఆదాయం కోరుకునేవారు.. 7 సంవత్సరాలు ఆ డబ్బుతో పనిలేదనుకున్న వారికి ఈ స్కీమ్ బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు.



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

## లెజెండ్

# మానవతావాది మండలి



ఒక శాసనసభ నియోజకవర్గంలో విపత్తులు సంభవించినప్పుడు కేంద్రమంత్రులు రావటం ఆశ్చర్యం కలిగిస్తుంది. అది ఒక అపూర్వ విషయంగా చరిత్రలో నిలిచిపోతుంది. అలాంటిది ప్రధానమంత్రి స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి, బాధితులను ఓదార్చి, సహాయ సహకారాలు అందించే ప్రయత్నం చేయటం అపురూప సంఘటనగా అభినందించవచ్చు. ప్రధానమంత్రికే పరిమితం కాకుండా స్వయంగా రాష్ట్రపతి విచ్చేయటం అత్యద్భుత విషయం అనవచ్చు. దేశంలోని ప్రముఖులే కాకుండా మదర్ థెరీసా లాంటి మహనీయులు విచ్చేయటం




అపురూప విషయం. ఇలాంటి మహనీయులు, మహానుభావులు ఆ ప్రాంతం పర్యటించటానికి మూలకారణం ప్రకృతి ఆ ప్రాంతంలో సృష్టించిన భీభత్సం, వారిని ఆదుకోవటానికి స్థానిక శాసనసభ్యుడు చేస్తున్న కృషి, శ్రమ మూలం. అంతటి మేధాసంపన్నులను తన నియోజవర్గానికి రప్పించుకున్న ఘనుడు మండలి వెంకట కృష్ణారావు అని గర్వంగా చెప్పవచ్చు.

1977 నవంబరు 17న సముద్రతీరం వెంట సర్వనాశనం సృష్టించిన తుఫాను వల్ల దివిసీమలోని 72 గ్రామాలకు నష్టం వాటిల్లింది. 15 వేల మందికి పైగా ఆ ఉప్పెన, తుఫాను వల్ల ప్రాణాలు కోల్పోయి వుంటారని అంచనా. ఎందరు చనిపోయారనే లెక్కలు కట్టటం ఆనాటి నాయకులకు, అధికారులకు సాధ్యపడలేదని చెప్పవచ్చు. వరికోతలు ముమ్మరమవుతున్న రోజులు. వరికోతలకై వలస కూలీలు ముమ్మరంగా వచ్చి, సముద్రతీర గ్రామామల్లో ఉన్నారు. అలాంటి దశలో ప్రకృతి ప్రళయతాండవం చేసి 150 నుంచి 180 కిలో మీటర్ల వేగంతో గాలులు వేచి, 5 నుంచి 8 మీటర్ల ఎత్తున సముద్రపు అలలు వచ్చి, తీరప్రాంత గ్రామాలను ముంచేశాయి.

అలాంటి దశలో ఒక ఇంటిలోని ఒకరిద్దరు కనిపించకుండా పోయారని అంచనా వేయవచ్చు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కూలీలు కనిపించకుండా పోతే వారు లెక్కలోకి వచ్చే అవకాశం లేదు. శవాలను ఆనవాలు పట్టే అవకాశం అంతకన్నా లేదు. వరదలో కొట్టుకువచ్చిన శవాలు మెరక ప్రాంతంలో ఆగిపోయి, గుట్టగా పేరుకొని కొండలా కనిపించేవని ఆనాటి వారు చెబుతుంటారు, ఆ శవాల గుట్టలను కదిలించే శక్తి ఏ ఒక్కరికీ లేదు. ఇక ఆనవాళ్ళు పట్టే అవకాశం ఎక్కడిది? ఆ శవదహనాలు పెద్ద సమస్యగా తయారైంది. వాటిని అలాగే వదిలేస్తే కుళ్ళి పోయి కంపుకొడుతూ, వ్యాధులను ప్రజ్వలింపజేసే అవకాశం వుంది. ఆ శవాలగుట్టను కదిలించకుండా ఆ గుట్టలపై కిరసనాయిలు, పెట్రోలు పోసి తగలబెట్టడం మినహా మరో మార్గం కనిపించలేదు. మలాంటి దురదృష్టకర పరిస్థితుల్లో ఎందరు చనిపోయారో అన్న లెక్క తేల్చటం మానవమాత్రడికి సాధ్యం కాదు.

అలాంటి దుతదృష్టకర సంఘటనలు, సన్నివేశాలు తిలకించటానికి, వీలున్నంత వరకు సహాయ సహకారాలు అందించటానికి అప్పటి భారత రాష్ట్రపతి డా॥ నీలం సంజీవరెడ్డి స్వయంగా విచ్చేశారు. అప్పటి భారత ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ కూడా విచ్చేయటం విశేషించదగ్గ విషయం. అప్పటి ఉపరాష్ట్రపతి బి.డి. జెట్టి కూడా విచ్చేశారు. కేంద్ర విదేశాంగ శాఖమంత్రి అటల్ బిహారీ వాజపేయ్ కూడా విచ్చయటం, అవిభక్త ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి కూడా దర్శించటం గమనార్హం. భారత మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ కూడా విచ్చేశారు. ప్రముఖ సంఘసేవకురాలిగా గుర్తింపు పొందిన మదర్ థెరిసాతో పాటు, విదేశీ ప్రముఖులు కూడా పర్యటించటం అపురూప విషయం. అద్భుత సంఘటన కూడా. దివిసీమ తుఫాను గురించి తెలుసుకున్న ఎందరో విదేశీయులు ఆ ప్రాంతాన్ని పర్యటించి వెళ్ళారు.

అవనిగడ్డ శాసనసభ సభ్యునిగా, రాష్ట్రమంత్రిగా మండలి వెంకట కృష్ణారావు కొనసాగుతున్నారు. వార్తా సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు కొరవడి బాధితులకు ఆహార పదార్థాలు, మంచినీళ్ళు అందించే అవకాశం లేకుండా పోయిది. అలాంటి దుర్భరస్థితిని కళ్లారా చూసి, మనసు చలించి, ఓర్వలేక, ఓపిక పట్టలేక మంత్రి పదవికి రాజీనామా చేశారు మండలి వెంకట కృష్ణారావు. ఈ విషయం తెలిసి అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హడావిడిగా వచ్చి, “రాజీనామా చెయ్యొద్ద”ని నచ్చచెప్పి సహాయ సహకారాలు అందించటం కోసం ప్రత్యేక అధికారులను, దళాలను నియమించారు. ఇక్కడొక విషయం గర్వంగా చెప్పాలి %-% మండలి వెంకట కృష్ణారావు కాంగ్రెసువాది, రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెసు పార్టీ. కానీ ఢిల్లీ నుంచి విచ్చేసిన ప్రముఖులంతా జనతాపార్టీ వారు. మండలి వారి మంచితనమే అందుకు కారణమంటారు. బాధితులకు సహాయ సహకారాలు అందించటం కోసం మండలి చేస్తున్న కృషిని పరిశీలించి, ప్రశంసించి వెళ్ళారు. అంతటి ప్రజాభిమాని మండలి వెంకట కృష్ణారావు ఆగస్టు 4 1926 నాడు జన్మించి 1997 సెప్టెంబరు 27న స్వర్గస్థులయ్యారు.

**– దాసరి ఆళ్వారస్వామి**
**9393818199**

## పాఠకుల లేఖలు



### ముఖచిత్ర కథనం

డిజిటల్ పోకడలపై యువతరం వెర్రి తలలు వేస్తున్న తీరుపై ఈ ఆదివారం అనుబంధంలో ప్రచురించిన వ్యాసం బాగుంది . రచయితకు ధన్యవాదాలు , , ఈ ఆదివారం అనుబంధంలో విపులమైన వ్యాసం ప్రచురించిన సంపాదకవర్గానికి, ప్రచురణ కర్తలకు, యాజమాన్యానికి, ప్రధానంగా రచయితకు ధన్యావాదాలు వివరణలతో కూడిన వ్యాసం ప్రచురించి తెలియని ఎన్నో విషయాలు తెలిపారు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**– ఎలకల రవికుమార్, విశాఖపట్నం**
**– లింగమనేని రాజేష్, అనపర్తి**
**–వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

### సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**–కస్తూరి శివరావు, విజయవాడ**
**–చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**



### బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**–కోరుట్ల రమాదేవి, తెనాలి**
**–మక్కామల పద్మావతి, హైదరాబాద్**

## నవకవిత్వం

## వెనకటి బాలలం

జొన్న చేలల్లో ఎగిరే పాలపిట్టలం
పాలకంకులపై వాలే జంట పక్షులం
మిషతో నిశిలో తిరిగిన మినుగురులం
గిజీగాడి గూడుకై వెతికిన గడుసులం

మడుగుల అడుగులలో అడుగులేస్తూ
అడుగునున్న కౌశపిల్లల పట్టేసేటొల్లం
ఎర్రన్నలను ఎరగా చేసి పరకపిల్లలకై
చెరువు గట్టున గుట్టుగా గాలమేసేటొల్లం

మోటబాయి మొరంబాయి కత్వల్ల
ఎత్తెత్తు నుంచి ఎగిరెగిరి దుంకినోల్లం
ఏడడుగుల ఎత్తు నుంచి ఎనుక కాంచిలేసినొల్లం
ఎగదమ్ములతో నీళ్లలో ఈతలాడేటోల్లం

చిగురు చింత చిటారు కొమ్మలకు
కోతికి పోటన్నట్టు ఎగబాకటోల్లం
చెట్టుమీది పండ్లకై పాకులాడేటోల్లం
పట్టుదప్పి పడితే పండ్లు పోగొట్టుకున్నోల్లం
ఈత జింగన్న రాల జంగన్నలంటూ

చెట్లుల్ల పుట్టల్ల లెంకేటోల్లం
గల్లీ గల్లీ నా గిల్లిలాడేటోల్లం
లొల్లి లొల్లి గా గోటిలాడేటోల్లం

చుక్కల నీడలో ఆటలు ఆడేటోల్లం
చందమామపై పాటలు పాడేటోల్లం
మాకు బడి బరువులు లేవు
మావి బందిఖాన చదువులు కావు

మేమే మేమే వెనకటి బాలలం
బంగారు బాల్యాన్ని అనుభవించినోల్లం
బాధ్యతగా భవిష్యత్తును నిర్మించుకున్నోల్లం.

డా.ఎడ్ల కల్లేశ్












## ఫన్‌చ్ నారు

సూర్య

# బుడత

బాలల కథ



## పులిగుహాలో జింక



వర్షం వస్తున్న సూచనలు చూడగానే జింక తన పిల్లలను తీసుకొని ఎక్కడైనా తలదాచుకోవాలనుకొంది.

“జింక మిత్రమా, అక్కడ పులి గుహ ఉందిగా ,ఇప్పట్లో పులి రాదను కొంటాను.నేనూ అక్కడే తలదాచు కొంటాను. “ అంది కుందేలు

“కుందేలు మిత్రమా, ఒక వేళ పులి వచ్చిందంటే మమ్మల్ని చంపకుండా వదలదు “భయంతో అంది.

ఆ పులి నన్నుకూడా వదిలిపెట్టకుండా చంపుతుంది .ఒకవేళ పులి వచ్చినా మనం తప్పించుకొనడానికి నా దగ్గర ఒక ఆలోచన వుంది.”అంది

ఆ కుందేలు అంటే అడవిలో అందరికీ నమ్మకం వుంది.అందుకే ఎటువంటి ప్రశ్న వేయకుండా సరేనంటూ అంగీకరించింది .

అందరూ ఆ రాత్రి పులి గుహలో తల దాచుకొన్నాయి .రాత్రి వచ్చిన వర్షం వారికి ఎటువంటి ఇబ్బంది కలిగించలేదు . ఉదయాన్నే వర్షం నిలిచి పోయాక గుహనుండి వెళ్లిపోదామనుకొనే సమయాన పులి రావడం చూసి జింక వణికి పోయింది .

కుందేలు ఎటువంటి భయం లేకుండా “పులిమామా, నీకోసం రాత్రంతా ఎదురుచూస్తూ ఇక్కడే వున్నాను. ఎక్కడకు వెళ్ళావు. “అంది

‘వర్షం వలన ఇక్కడకు రాలేక మిత్రుడి గుహలో తలదాచుకొన్నాను ,అయినా నాకు నీతో ఏం పని “ అడిగింది పులి

“ నీకోసం ఒక మాయా వస్తువు తీసుకొని వచ్చాను. చూసావంటే నన్ను మెచ్చుకొంటావు “అంటూ ఆ వస్తువు ఇచ్చి ఎలా వాడాలో చెప్పింది .

కుందేలు చెప్పిన విధంగా చేసి ఆ మాయావస్తువును చూస్తూ పులి మరింత ఆశ్చర్య పోయింది

కుందేలు గుహలోపల వణుకుతున్న జింక దగ్గరకు వచ్చి “ఇక ఎవరూ భయపడకుండా మెల్లగా వెళ్ళండి. ఆ పులి మిమ్మల్ని చూడదు. ఆ పులికి నేనిచ్చిన సెల్ ఫోనులో వీడియో గేమ్స్ ఆడుతోంది. వీడియోగేమ్స్ ఆడుతున్న సమయాన పక్కన పిడుగుపడినా గుర్తించదు.ఈ కాలం మానవ పిల్లలు వీటికి బానిసయి ఆరోగ్యం ,మెదడు పాడుచేసుకొంటున్నారు “అంది

జింక తన పిల్లలతో పులి ముందు మెల్లగా నడచుకొంటూ వెళ్ళగానే ,వారి వెనుకనే కుందేలు వచ్చింది.

**(అయిపోయింది)**

**ఓట్ర ప్రకాష్ రావు, 9787446026**
















| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | | | | 8 | | | 2 | |
| | | 7 | 5 | | 2 | 8 | | 1 |
| | | 2 | 9 | | | | 4 | |
| | 2 | 4 | | | | 3 | | 8 |
| | | | 3 | 2 | 4 | | | |
| 3 | | 6 | | | | 4 | 7 | |
| | 9 | | | | 6 | 7 | | |
| 7 | | 3 | 2 | | 8 | 9 | | |
| | 6 | | | 9 | | | | 5 |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 5 | 3 | 1 | 4 | 8 | 7 | 6 | 2 | 9 |
| 9 | 4 | 7 | 5 | 6 | 2 | 8 | 3 | 1 |
| 6 | 8 | 2 | 9 | 3 | 1 | 5 | 4 | 7 |
| 1 | 2 | 4 | 6 | 7 | 5 | 3 | 9 | 8 |
| 8 | 7 | 9 | 3 | 2 | 4 | 1 | 5 | 6 |
| 3 | 5 | 6 | 8 | 1 | 9 | 4 | 7 | 2 |
| 2 | 9 | 5 | 1 | 4 | 6 | 7 | 8 | 3 |
| 7 | 1 | 3 | 2 | 5 | 8 | 9 | 6 | 4 |
| 4 | 6 | 8 | 7 | 9 | 3 | 2 | 1 | 5 |

## రోగనిరోధక శక్తిని నిలబెట్టుకోవడానికి

# పాఠశాల వయస్సులో బూస్టర్ షాట్లు అత్యంత కీలకం

భారతదేశం, ఇటీవలి కాలంలో చిన్న పిల్లలకు టీకా కవరేజ్ పరంగా గణనీయమైన విజయాన్ని సాధించింది, బాల్యంలోనే టీకాలు ఎక్కువగా తీసుకోవడం కనిపిస్తోంది. అయితే, ప్రజారోగ్య నిపుణులు టీకా షెడ్యూల్‌లో ఒక కీలకమైన విండో తరచుగా గుర్తించబడదని, డిఫ్తీరియా, టెటనస్, పెర్టుసిస్ (డిటిపి), మరియు పోలియో యొక్క బూస్టర్ మోతాదు 4%-%6 సంవత్సరాలలో సిఫార్సు చేయబడిందని గుర్తు చేస్తున్నారు.

చిన్న వయసులో అందించబడిన టీకాల వల్ల కలిగే రోగనిరోధక శక్తి, ప్రారంభ సంవత్సరాల్లో బలంగా ఉన్నప్పటికీ, కాలక్రమేణా తగ్గుతుంది. ఒక చిన్నారి పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే సమయానికి, ఈ వ్యాధులకు వ్యతిరేకంగా వారి యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

4-6 సంవత్సరాల వయస్సు అనేది పిల్లలకు టీకాల నుండి రక్షణ తగ్గడం ప్రారంభించే వయసని శాస్త్రీయంగా గుర్తించబడింది అని హైదరాబాద్‌లోని కిమ్స్ కడెల్స్ క్లినికల్ డైరెక్టర్, చీఫ్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ బాబు ఎస్ మదార్కర్ వెల్లడించారు. ఈ దశలో డిటిపి మరియు పోలియో బూస్టర్‌లను అందించడం ద్వారా రోగనిరోధక శక్తిని పునర్నిర్మించగలము. పిల్లలు పాఠశాల వాతావరణంలో తోటివారితో



క్రమం తప్పకుండా కలుసుకోవటం ప్రారంభిస్తారు. తద్వారా వ్యాధుల బారిన పడేందుకు అవకాశం ఉంది. ఈ కాంబినేషన్ టీకాలు ఒకే షాట్‌లో బహుళ వ్యాధుల నుండి రక్షణను అందిస్తాయి " అని అన్నారు

ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6, 10 మరియు 14 వారాల వయస్సులో డిటిపి టీకాను, ఆ తర్వాత 16%-%24 నెలల వయస్సులో బూస్టర్‌ను మరియు 6 మరియు 14 వారాల వయస్సులో 2 పాక్షిక మోతాదుల పోలియోను సిఫార్సు చేస్తుంది.

టీకా వేయడం అనేది ఒక సారి మాత్రమే జరిగే పని కాదు - ఇది ఆరోగ్యంగా ఉండటానికి మనం అనుసరించాల్సిన విధానం. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి టీకా వేయించటం ఉత్తమ మార్గాలలో ఒకటి.



**డాక్టర్ బాబు ఎస్ మదార్కర్,**
**క్లినికల్ డైరెక్టర్,**
**చీఫ్ నియోనాటాలజిస్ట్,**
**కిమ్స్ కడెల్స్, హైదరాబాద్.**

# ఆంధ్రప్రదేశ్ కార్మిక సంస్కరణలు: కార్మికులకు విజయం

ఆంధ్రప్రదేశ్రామిక చట్టాలలో ఇటీవలి వచ్చిన మార్పులు తీవ్రమైన చర్చలకు దారితీశాయి. 'కార్మిక వ్యతిరేక' విధానాలుగా ఈ మార్పులు విమర్శలకు దారితీసినప్పటికీ, నిశితంగా పరిశీలిస్తే నిజానికి ఇవి కార్మికుల మేలుకోసం తీసుకున్నవిగా స్పష్టమౌతాయి. పెట్టుబడులను ఆకర్షించడం, తద్వారా పెరుగు తున్న యువతకు మరింత ఉత్పాదక ఉ ద్యోగాలను కల్పించడం రాష్ట్రం ఎదుర్కొం టున్న నిజమైన సవాళ్లు. శ్రామిక మార్కెట్లో కఠినతలను తొలగించడం ద్వారా వీటిని పరిష్కరించడం ఈ మార్పుల లక్ష్యం. ఆంధ్రప్రదేశ్తయారీ రంగం జాతీయ సగటుతో పోలిస్తే రెండు రెట్లుపెరుగుతోంది. అయినప్పటికీ ఇక్కడి కార్మికుల్లో 11 శాతం మాత్రమే తయారీ రంగంలో పనిచేస్తున్నారు. 46 శాతం మంది కార్మికులు ఆదాయం, ఉత్పాదకత చాలా తక్కువగా ఉన్న వ్యవసాయం రంగంపైనే ఇప్పటికీ ఆధారపడి ఉన్నారు. ఇందువలన రాష్ట్రంలో ఉద్యోగాల కల్పన అత్యంత కీలకం. జనాభాలో 67 శాతం యువత పనిచేసే వయస్సులో ఉన్నారు. వచ్చే పదేళ్లలో 45 లక్షలకు పైగా యువత మార్కెట్లోకి ప్రవేశిస్తారు. ఇంకా చాలా మంది వ్యవసాయ రంగం నుండి బయటకు వెళ్లాలని కోరుకుంటారు. రాబోయే ఐదేళ్లలో నైపుణ్యం కలిగిన యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ పెరుగుతున్న శ్రామిక శక్తికి ఉత్పాదక ఉద్యోగాలను సృష్టించడానికి, రాష్ట్రం తన బలాలపై ఆధారపడి శరవేగంగా అభివృద్ధిచెంది పెట్టుబడులను ఆకర్షించా లి. ఎక్కువశాతం యువత వున్న జనాభా ఎన్నో ప్రయోజనాలున్న భౌగోళిక స్థానం (%హ్తీఙ్వస్త్రఱఎ ూశీఙ్ఱశీఅ%) మరియు ఓడరేవు లాంటి మౌలిక సదుపాయాలు ఏపీ రాష్ట్రాన్ని అభివృద్ధి చెందుతున్న తయారీ కేంద్రంగా నిలబెడతాయి. దురదృష్టవశాత్తూ శ్రామిక నిబంధనల ఆంక్షలు వంటి కృత్రిమ అడ్డంకులు మన పురోగతికి ఆటంకం కలిగిస్తాయి. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న వియత్నాం లాంటి ఇతర దేశాల బాటలో కార్మిక శక్తిని వినియోగించుకుని ఉత్పాదక రంగంలో పోటీగా నిలబడేందుకు ఈ చట్ట సవరణలు మనకు సాయపడతాయి. ఆంధ్రప్రదేశ్కి ఎంతో దూరంలోని లేని వియత్నాం రాష్ట్రంతో పోలిస్తే చాలా చిన్న దేశం. ఏపీ జనాభా కంటే దాని జనాభా 2 రెట్లుఎక్కువ. కానీ దాని జీడీపీ 2.5 రెట్లుఎక్కువ. అలాగే వాణిజ్య ఎగుమతులు ఆంధ్రప్రదేశ్కంటే 19 రెట్లుఎక్కువ. ఈ చట్టాల్లో సరైన సవరణలు చేస్తే అవి మన కార్మిక శక్తిని వుపయోగించుకొని ఉత్పాదక రంగంలో వియత్నాం లాంటి దేశాలతో పోటీగా నిలబడడంలో సహాయపడతాయి.

ఆంధ్రప్రదేశ్ కార్మిక నిబంధనలలో లోపాలు, ఇబ్బందులు వుండేవి. మహిళల నియామకాలపై ఆంక్షలుండేవి, ఫ్యాక్టరీలలో రాత్రి షిఫ్టులలో పనిచేయడానికి మహిళలకు అనుమతి లేదు. అలాగే కార్యకలాపాలలో సానుకూలత విషయానికి వస్తే కర్మాగారాలూ అడ్డంకులెదుర్కొన్నాయి. ఉదాహరణకు, ఓవర్టైం పనిచేయడానికి కనిష్ట పరిమితి, ఫిక్స్డ్ పనిగంటలు ఉత్పాదకతను నష్టపరుస్తాయి. ఈ పరిమితుల వల్ల ఒరిగిందేమిటి? అంతిమంగా ఆంధ్ర ప్రదేశ్ లోని కార్మికుడే నష్టపోయాడు. ఎక్కువ సంపాదించే అవకాశాలను మహిళలూ కోల్పోయారు. కంపెనీలు ఓవర్ టైం పనిచేయడం వల్ల లాభాలు లేవని భావించడంతో కార్మికులు తమ కష్ట సమయాల్లో ఓవర్ టైం పనిచేసి ఎక్కువ సంపాదించే అవకాశం కోల్పోయారు. అలానే ఈ చట్టాల వలన కంపెనీలకు కష్ట సమయాల్లో ఉద్యోగాలు తగ్గించడం సులువుగా వుండదు. ఇందువల్లనే కంపెనీలు పెద్దమొత్తంలో ఉద్యోగాలు కల్పించడానికి వెనుకాడాయి. మొత్తం మీద, సంస్థలు లాభసాటిగా ఉ ండేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. కొన్ని విజయవంతమైన సంస్థలను మాత్రమే చూసి అన్నీ బాగానే ఉన్నాయని అనుకున్నాం.

ఈ సవరణల వలన తొలగించబడిన పరిమితులు కూడా చట్టపరమైన పరిమితుల పెరుగుదలే కానీ తప్పనిసరికాదు. రాష్ట్ర మంత్రివర్గం అనేక మార్పులను ఆమోదించింది. వీటిల్లో రోజువారీ పని గంటలను 9 నుండి 10కి పెంచడం, విరామం లేకుండా నిరంతర పనిని 5 నుండి 6 గంటలకు అనుమతించడం, గరిష్టంగా అనుమతించబడిన మొత్తం పనిదినం (విరామాలతో సహా) 10.5 నుండి 12 గంటలకు చేర్చడం వంటివి ఉన్నాయి. ఓవర్టైం పనిగంటల పరిమితిని త్రైమాసికానికి(మూడు నెలలకు) 144 గంటలకు కూడా ఈ బిల్లు పెంచింది. అలాగే మహిళలు రాత్రి షిఫ్టులలో పని చేయడానికి అనుమతిస్తుంది. ఇవన్నీ చట్టాలలోని గరిష్ట పరిమితులలో మార్పులు, అంటే తమకు అనుకూలమైన వాస్తవ పరిస్థితులను చర్చించి అమలు చేసే స్వేచ్ఛను సంస్థలు, కార్మికులు కలిగి ఉంటారు. అలాగే ఎక్కువ పనిదినాలు అవసరమయ్యే పరిశ్రమలు ఎక్కువ పనిగంటల్ని అమలుచేసుకుంటాయి. అదనపు పని అవసరమయ్యే కార్మికులు ఎక్కువ పని చేసుకోవచ్చు.

ఈ సంస్కరణలు ఇప్పుడు అమలులోకి రావడంతో, ఆంధ్రప్రదేశ్ వాటి నిజమైన ప్రయోజనాలను పొందడం ప్రారంభించింది. కంపెనీలు నియామకాలను ధైర్యంగా అమలు చేయడం ద్వారా మరిన్ని ఉ ద్యోగావకాశాలకు దారి తీస్తుంది. ఎక్కువమంది కార్మికులను, ముఖ్యంగా మహిళలను నియమించుకోవడంలో కంపెనీల పోటీ, వారికి మెరుగైన సౌకర్యాలను కల్పించడంలో దోహదపడుతుంది. ముఖ్యంగా వ్యవసాయ పనులు స్తబ్దుగా ఉన్న కాలంలో ఎక్కువ పని గంటలు, పెరిగిన ఓవర్టైం ఎంపికలు కార్మికులకు ఎక్కువ ఆదాయ అవకాశాలను కల్పిస్తాయి, మొ- ొత్తంమీద, ఈ మార్పులు రాష్ట్రంలో కార్మికులకు అధిక ఆదాయాలను కల్పించి, వారి జీవన ప్రమాణాల్ని మెరుగుపరచడానికి దోహదపడతాయని భావిస్తున్నారు.

అలాగే ఇక్కడ చర్చించినట్టుగా, మహిళలు రాత్రిపూట పని చేయడానికి అనుమతించడం, ఓవర్టైం గంటలను పెంచడం లాంటిమార్పులు తరచుగా "కార్మిక వ్యతిరేక" విధానాలుగా విమర్శలెదుర్కొన్నప్పటికీ అత్యధిక లబ్ధిదారులు శ్రామికులే. వారికి మరిన్ని అవకాశాలు ఉండటం ద్వారా ఎక్కువ ఆదాయాన్నిచ్చే మెరుగైన ఉద్యోగాల్ని ఎంపిక




చేసుకునేందుకు వీలుకలగడమే అత్యధిక ప్రయోజనం. కంపెనీల మధ్య పోటీ, కష్ట సమయాల్లో కార్మికులకు మెరుగైన భద్రతను అందిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ - వియత్నాం పోలికలోకి మళ్లీ వస్తే... వియత్నాం తన ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్న పరిశ్రమలపైనా, కార్మిక శక్తిపైనా దృష్టి సారించడం ద్వారా అధిక జీడీపీని, ఎగుమతులను సాధించింది. ఫలితంగా వియత్నాం కార్మికులే అతిపెద్దలబ్ధిదారులుగా ఉన్నారు. ఇటువంటి పెట్టుబడులే ఆంధ్రప్రదేశ్కు కూడా వచ్చే అవకాశం ఉంది. అనేక సామాజిక ఉద్యమాలకు ఆంధ్రప్రదేశ్ గతంలో నాయకత్వం వహించింది.సామర్థ్యం ఉండి కూడా ప్రపంచవ్యాప్తంగా పోలిస్తే, ఏపీ చాలా దిగువన ఉన్నప్పటికీ, సరైన ప్రోత్సాహంతో దేశంలో ప్రముఖ పెట్టుబడుల కేంద్రాల్లో ఒకటిగా ఉండేందుకు సంసిద్ధంగా ఉంది. కర్ణాటక లాంటి రాష్ట్రాలు ఇలాంటి చట్ట సంస్కరణలను ఇప్పటికే అమలు చేశాయి. అనేక రాష్ట్రాలు మహిళలకు నైట్ షిఫ్టు అనుమతించాయి. మరికొన్ని ఆ బాటనే అనుసరిస్తున్నాయి.

కార్మిక చట్టంలో కఠినతలను తొలగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ తన కార్మిక ప్రయోజనాన్ని సకాలంలో ఉపయోగించుకోకపోతే, కొత్త ఉ ద్యోగార్థులు తగినన్ని ఉద్యోగాలు పొందలేరు, దీనివల్ల అందరికీ నష్టమే. అందుకే కార్మిక చట్ట సంస్కరణలు అవసరం మాత్రమే కాక, స్వాగతించదగిన చర్యలుగా పరిగణించాలి.



**కుముద్ చౌదరి, కునాల్‌రాజ్, రాహుల్ అహ్లువాలియా**
**కన్సల్టెంట్, సీనియర్ ప్రోగ్రామ్ అసోసియేట్**
**మరియు ఫౌండర్ డైరెక్టర్ ఆఫ్ ఫౌండేషన్ ఫర్ ఎకనమిక్**

# అసహజ గురువు ( కథ)



ఒకే కారులో నాన్న గారి ఊరు వెళ్తూ నేను,తాత గారి ఇంటికి వెళ్తూ నా కూతురు ఇద్దరం ఆలోచనల్లోనే మౌనంగా ఉన్నాం.మెయిన్ రోడ్డు దిగి,గ్రామీణ ప్రాంతపు రాళ్ల దారికి వచ్చి చాలా సేపు అయ్యింది. ఇంకో అరగంట లో ఇల్లు చేరవచ్చు.

“ నాకు తాతయ్య ని చూడాలన్న ఉద్వేగం కన్నా,ఆ పేషెంట్ ని చూడాలన్న ఉత్సుకతే ఎక్కువగా ఉంది నాన్నా.” నోరు తెరిచింది,నా కూతురు డాక్టర్ గాయత్రి.

“ నాకైతే నాన్న,అదే మీ తాతయ్య, తప్ప ఇంకేం గుర్తుకు రాదు.” పైకి ఇలా అన్నాను గానీ నాక్కూడా ఆ పేషెంట్ బాగోగులపై కొంత ఆసక్తి ఉంది.

***. ***. ****

మా నాన్న ఆయుర్వేద వైద్యులు.ఆ పల్లెటూరులో ఏ కష్టం వచ్చినా ఆయనే దిక్కు.ఆయనది చల్లని చేయి అని,ఔషదం ఇస్తే ఎలాంటి రోగమైనా తగ్గిపోతుందని అనుకునే వారు.ఒక వేళ తగ్గకపోయినా,ప్రాణం దక్కకపోయినా ‘అది విధి లిఖితం,మనమేమైనా దేవుళ్ళమా ‘ అని రోగి బంధువులు అనేవారు తప్పించి, ఆయన పట్ల భక్తి ప్రకటన తగ్గించేవారు కాదు. చిన్నప్పటి నుండి అంతా ఆశ్చర్యంగా,ఆరాధనగా చూస్తూ పెరిగాను కానీ నాకు నేను వైద్యుడిని అవుదామని అనుకోలేదు.ఆయనకు నన్ను కూడా వైద్యుడిలా చూడాలని ఉండేది కానీ బయటపడే వారు కాదు.నేను టీచర్ని అయ్యాను.నా కూతురుకి డాక్టర్ అవుదామని సంకల్పం ఎలా వచ్చిందో కానీ పట్టుదలగా చదివి అనుకున్నది సాధించింది. అందుకు నాకన్నా మా నాన్న ఎక్కువ సంతోషం పొందినట్టు మొదట్లోనే అర్థమైంది. తను కూడా ఇష్టంగా,చకచకా మంచి మార్కులతో చదువు పూర్తి చెయ్యడం గర్వంగా ఉంది.పైగా నేనున్న పట్టణంలోనే కార్పొరేట్ హాస్పిటల్ లో మంచి జీతంతో స్థిరపడింది.ఆ హాస్పిటల్ లోపలికి వెళ్లి చూస్తే నాకు ఈ దేశంలోనే ఉన్నామా అని డౌటు వస్తుంది.ఒక ఫైవ్ స్టార్ హొటల్ లో ఉన్నట్లు ఉంటుంది కానీ రోగుల మూలుగులతో హాస్పిటల్ లో ఉన్నట్లు అనిపించదు. చక్కగా, సిస్టమాటిక్ గా మనుషులు,యంత్రాలు కలిసిపోయి కదులుతున్నట్లే అనిపిస్తుంది. ఊళ్లో నాన్న నడుపుతున్నది కూడా హాస్పిటల్ లాగా ఉండదు. ఆశ్రమం లాగా ఉంటుంది. ప్రకృతి వైద్య శాల అనుకోవచ్చు.పరిశుభ్రంగా ఒక లాంటి పవిత్రత తో.

***. ****. ***

నెల రోజుల క్రితం ఒక రోజు నా కూతురు డాక్టర్ గాయత్రి ఛాంబర్‌కి వెళ్ళాను .ఎవరో పేషెంట్ ని చూస్తుంటే బయట ఉన్నాను. ఆయన్ని చూడడం పూర్తయ్యాక నేను లోపలికి వెళ్ళాను.దిగాలుగా ఉంది. ఏమైందని అడిగాను.

“ ఇప్పుడు చూసిన పేషెంట్ కి నయం కాని వ్యాధి.పాపం.తక్కువ వయసే. ఆయనకి, తీవ్రత తెలియక మామూలుగానే ఉన్నారు. వాళ్ళింట్లో వాళ్లు ఎంత ఖర్చయినా పరవాలేదు అంటున్నారు తప్పించి ఆశ వదలడం లేదు.ఇప్పుడు ఏ మందులు వాడినా ఫలితం లేదు.”

“ అయ్యో పాపం. కన్ఫర్మా?”

“ అవును నాన్నా.అన్ని టెస్టులూ కన్ఫర్మ్ చేశాయి. ట్రీట్మెంట్ కూడా మరేం లేదన్నది కూడా కన్ఫర్మ్.వాళ్ళని ఫాల్స్ నమ్మకం లో ఉంచి,ఉన్న కొద్దిపాటి డబ్బుల్ని వేస్ట్ చెయ్యాలని అనిపించడం లేదు.”

“ హయ్యర్ సెంటర్ కి పంపితేనో?”

“ డబ్బులు ఖర్చు పెట్టిస్తారు తప్పితే ప్రయోజనం లేదు.అలా అని ఇంట్లో చూస్తూ చూస్తూ ఉండలేరు.”

“ అయితే వాళ్ళకి అభ్యంతరం లేదంటే తాతయ్య హాస్పిటల్ లో చేర్పించమని చెప్పు.కొంత ప్రకృతి కి దగ్గరగా ఉన్నట్లు ఉంటుంది.”

‘ మంచి ఐడియా నాన్నా ‘ అని,వారిని పిలిపించి మాట్లాడితే వాళ్లు సరేనన్నారు. తను దగ్గరుండి తాతయ్య ఊళ్లో వారిని దింపి,హాస్పిటల్ లో చేర్పించింది. చేర్పించి వస్తూనే ఆశ్చర్యం గా చెప్పింది.” నాన్నా, తాతయ్య గ్రేట్.మేం ఆధునిక పరికరాలు,పరీక్షలు వాడి చెప్పగలిగిన డయాగ్నోసిస్ కి తాతయ్య దాదాపుగా దగ్గరగా చెప్పగలిగారు.వ్యాధికి పెట్టిన పేరు వేరే గానీ లక్షణాలు,నిదానం చేసే ప్రక్రియలకు సామ్యం ఉంది.కాకపోతే ఈ నెల లోగా రోగి మరణించడం ఖాయం “ అంది.

“ దానికి మనమేం చెయ్యగలం?” నిట్టూర్చాను.

***. ***** ***

నెల తర్వాత వెళ్తున్నాం కదా! అందుకే ఆసక్తి.రోగి బాగా కృశించిపోయి ఉండొచ్చని నేను, డెత్ బెడ్ పై ఉండొచ్చని ఆమె ఊహిస్తూ వెళ్తున్నాం.

హాస్పిటల్ కి చేరిన మాకు నాన్న ఎదురొచ్చారు.మొక్కని అప్పుడే పాతినట్టు ఉన్నారు.చేతికి మట్టి.ఇంతలోగా ఒకాయన నీళ్ల బకెట్ మోసుకు వచ్చాడు.దానితో బాటు మిగతా మొక్కలకి నీళ్లు పోయడానికి.అసిస్టెంట్ అనుకున్నాం.తీరా చూస్తే అదే పేషెంట్.చక్కగా ఆరోగ్యంగా కనబడుతున్నాడు.అమ్మాయికి నమస్తే చెప్తే అప్పు డు పోల్చాం. అమ్మాయి ప్రతి నమస్కారం చేసి ‘ బాగున్నావా ‘ అని పలకరిస్తే పొంగిపోయాడు.

తర్వాత ఫ్రీ టైమ్ లో నాన్న ఒక్కరే ఉన్నప్పుడు గాయత్రి అడుగుతోంది.

“ తాతయ్యా,ఆ రోగి తాలుకా రోగ నిర్ధారణలో తప్పు లేదు కదా!”

“ లేదనుకుంటాను అమ్మా.”

‘ ‘ మరి ఈ పాటికి కండిషన్ పాడయ్యేది కదా.ఆ ఛాయలేమీ లేవు. కోలుకుం టున్నట్లు కనబడుతున్నాడు.అలా బాగుపడడం చాలా సంతోషమే కానీ డౌట్ డౌటు గానే ఉంది.తప్పుగా ఆలోచించామా అని అయోమయం గా ఉంది.”

చిరునవ్వు చిందించి ఊరుకున్నాడాయన.నేను ఇద్దరినీ గమనిస్తున్నాను.మధ్యలో దూరి మాట్లాడడానికి నాకు తెలియని సబ్జెక్టు అది.

“ చెప్పు తాతయ్యా “ మళ్లీ అడిగింది..ఏదో తెలుసుకుంటే గానీ వదిలేటట్టు లేదు.

“ ఏం లేదమ్మా.మీ డయాగ్నోసిస్ నూటికి నూరు శాతం కరెక్ట్.ఆధునిక సాంకేతికత,పరికరాలు నిన్ను మోసం చెయ్యలేదు.అలాగే ఆ రోగి కోలుకునే అవకాశాలూ తక్కువే.అయితే మన అంటే వైద్యుల ఆలోచన లోనే తేడా ఉంది.తక్కువ అవకాశం ఉన్నప్పుడు లాభనష్టాలు మీరు బేరీజు వేస్తారు.నేనైతే గుడ్డిదో, మెల్లదో అవకాశమైతే ఎంతోకొంత ఉంది కదా అని ఆలోచిస్తాను. వాస్తవంగా ఏ వైద్యుడైనా అదే ఆలోచించాలి.చిన్న చిగురు తొడిగే అవకాశం ఉన్నా ఆ మొక్కని మరింత సంరక్షించి ఎదిగేలా సహకరించాలి.నేను చేస్తున్నది అదే.నాకు ప్రకృతి సహజ గురువు.మీకు ఆధునిక సాంకేతికత అంటే కృత్రిమ మేధ అసహజ గురువు.మీ గురువు విజ్ఞానం ఒక్కటే అందిస్తాడు..నా గురువు దానితో బాటు ఆశని,జీవన స్పర్శని పరిచయం చేశాడు.”

మౌనంగా వింటున్న గాయత్రి తో చెప్పడం కొనసాగించాడు నాన్న.

“కృత్రిమ మేధ ని అందిపుచ్చుకోవాలి.దానితో సహాయకారి గా,సేవకుడిగా పని చేయించుకోవాలి.అయితే ప్రకృతి ని మాత్రమే గురువుగా భావించాలి.అప్పుడు అందిపుచ్చుకున్న విజ్ఞానానికి మానవ స్పర్శ తోడవుతుంది.ఒకప్పుడు నెల రోజులు పట్టే టెస్టులు ఇప్పుడు చిటికెలో సాధ్యమవుతున్నాయి.ఈ లెక్కన ఎంత మందికి ఎక్కువగా సేవ చెయ్యగలం.దానికి సహానుభూతి కూడా కలిపితే ప్రపంచం ఎంత ఆరోగ్యంగా,అందం గా తయారౌతుంది చూడు.”

నాన్న ఎప్పుడూ ఇంతే.ఏం చెప్పినా తాదాత్మ్యత తో చెప్తాడు.కూతురు కూడా అంతే తాదాత్మ్యత తో వినడం చూసి ముచ్చటేసింది.

నాకేం డౌటు లేదు..నాన్న ని చూసి గర్వపడుతు న్నట్టే, రేపు గాయత్రి ని చూసుకుని గర్వపడతాను.

సమాప్తం.

**డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ 9440836931.**

# పిల్లల పట్ల విపరీతమైన అంచనాలు

కేసు 1:

ఓ తల్లి పిల్లలు చదవడం లేదని ఆత్మహత్య చేసుకుంది. ఇది కేవలం చదవని బాధ వల్ల? కాదేమో%ొా% ఆమె తన పిల్లలపై పెంచుకున్న అనవసరమైన అంచనాల వల్ల!

కేసు 2:

ఎల్కేజీ చదువుతున్న బుజ్జిపాప హెూంవర్క్ చేయలేదని, ఆమె తల్లి – “మరీ చిన్నారి కదా!” అని ఆలోచించకుండా %–% “పక్కింటి పిల్లల్ని చూడు, వాళ్ళు ఎంత బాగా చదువుతున్నారో!” అంటూ కొట్టటం... తిట్టడం ....ఈ సంఘటన తర్వాత ఆ చిన్నారి నన్ను కలిసినప్పుడు %–% “మేడం... మమ్మీ నన్ను ప్రేమించదా?” అని ప్రశ్నించింది. ఆ ప్రశ్నలో మానసిక వేదన, భయం, భద్రతలేమి అన్నీ ఉన్నాయి.



ఇది ఓ మానసిక విపత్తు. ఈ తరహా సంఘటనలు నేడు మన సమాజంలో మామూలైపోతున్నాయంటే అది ప్రమాద సంకేతం. తల్లిదండ్రులు తమ పిల్లలపై చూపే ప్రేమ మరొ రూపంలో ఒత్తిడి, భయం, నిరాశగా మారిపోతోంది.

*** Parental Projection(తల్లిదండ్రుల స్వప్నాలు పిల్లల మీద వేసుకోవడం)**

తల్లిదండ్రులు తమ కోరికలను పిల్లల మీద ప్రాజెక్ట్ చేస్తారు.

తాము సాధించలేదని %–% “నా పిల్లా, పిల్లాడు కనీసం డాక్టర్ కావాలి” అనే ఒత్తిడితో పిల్లలను తొక్కేస్తుంటారు. ఈ తీవ్రమైన ఆశలు పిల్లల్లో భయాన్ని, మూడ్ డిసార్డర్స్ (%ూాఅఇఅవ్ఎ, ఐవజూతీవంంఅశీఅ%) ను పెంచుతాయి.




*** Social Comparison** (సమాజంతో పోలికలు)

“పక్కింటి అమ్మాయి ఎంత బాగా చదువుతుందో చూడూ.. నీకేం బుద్ధి లేదు..మొద్దువి ు ఈ మాటలు పిల్లలకు శారీరకంగా.. మానసికంగా దెబ్బలే. ఇది **low self-worth, inferiority complex** ను పెంచుతుంది.

*** Authoritarian Parenting (కఠినమైన తల్లి దండ్రులు)**

తల్లిదండ్రులు పిల్లల్ని ప్రేమతో కాకుండా భయంతో పెంచాలనుకుంటే %–% అప్పుడు పిల్లలు “అమ్మనాన్నలు నన్ను ప్రేమించరు” అనే భావనలో ఎదుగుతారు.

ఇది “Attachment Issues ’కు దారితీస్తుంది – తద్వారా పెద్దయ్యాక సంబంధాల్లో సమస్యలు వస్తాయి.

* Mental Health Ignorance (మానసిక ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడం)

తల్లి చదవమని పిల్లలను శాపించడంతో పాటు తనపై అసంతృప్తిని పెంచుకొని%ొా% చివరికి జీవితం ముగించుకుంది. ఇది తీవ్రమైన డిప్రెషన్ కు సంకేతం. కానీ, మన సమాజంలో ఓ తల్లి బాధపడితే అది భక్తి, త్యాగం, బాధ్యతగా చూసే కంటే ఆమె మనసులో వేదనని ఎవరూ అర్థం చేసుకోరు.

## దీని పరిష్కార మార్గాలు

**- Positive Reinforcement**

పిల్లలు చిన్న చిన్న విజయాలకే మెచ్చుకోవాలి. “నీవు ఇది చాలా బాగా రాసావ్, భలే చెప్పావు ..అంటే చాలు అది పిల్లల్ని ప్రోత్సహిస్తుంది. సంతోషాన్ని ఇస్తుంది.

**-Avoid Comparisons**

చేతికి వున్న వేళ్ళు అన్నీ ఒకేలా ఉండవు. అలాగే పిల్లలు అందరూ ఒకేలా ఉండరు.“నువ్వు నీలా ఉండు, నీలో ప్రత్యేకత ఉంది” అనే దృక్పథం అవసరం.

**- Parent Counselin**

తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన ఉండాలి. పిల్లలపై ఒత్తిడి పెట్టడం వల్ల వారి మీదే కాదు, తమపైనే తమకే నమ్మకం కోల్పోతారు.

**- School Involvement**

ప్రతి స్కూల్లో సైకాలజిస్ట్ ఉండాలి. తల్లిదండ్రులకు తరచూ వర్క్‌షాప్స్ నిర్వహించాలి. సైకాలజిస్ట్ సహకారంతో పేరెంటింగ్ స్కిల్స్ నేర్పాలి.

ఒక చిన్నారి హెూంవర్క్ చేయలేదని గట్టిగా కొట్టి, తిట్టిన తల్లి – ఎదుటివారి చూపులకే ఎక్కువ విలువ ఇస్తోంది.

ఒక తల్లి తన పిల్లలు చదవకపోతే జీవితం మీద ఆశ వదిలేసింది.ఇది ప్రేమ కాదండి... ఇది అనవసరమైన మానసిక ఒత్తిడిలోంచి వచ్చిన భ్రమ.

తల్లిదండ్రులు ప్రేమను ఒత్తిడిగా చూపకండి.

పిల్లల్ని చదవనివ్వండి... ఎదగనివ్వండి... కనిపించని ఒత్తిడితో తొక్కకండి.



**డా.హిప్నో పద్మా కమలాకర్**
**కౌన్సెలింగ్ సైకో థెరపీస్ట్, హిప్నో థెరపీస్ట్**
**, 9390044031**

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com





# హిందూ సంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతం

**వరలక్ష్మీ వ్రతం హిందూ సంప్రదాయంలో ఎంతో విశిష్టత సంతరించుకుంది. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో స్త్రీలు ఆచరించే ఒక ముఖ్యమైన వ్రతం ఈ వరలక్ష్మీ వ్రతం . ఇది శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం (%ఖీతీఱఎఱ%) రోజు జరుపుకుంటారు. 2025 సంవత్సరంలో ఆగస్టు 8వ తేదీ శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం జరుపుకోనున్నారు. ఈ వరలక్ష్మీ వ్రతం రోజున లక్ష్మీదేవిని నిష్టతో, భక్తి శ్రద్ధలతో పూజిస్తే భోగభాగ్యాలు కలుగుతాయని ప్రగాఢ విశ్వాసం. అష్ట లక్ష్ములు అంటే.. ధనం, భూమి, విజ్ఞానం, ప్రేమ, కీర్తి, సంతోషం, శాంతి, బలం అష్టలక్ష్ముల రూపంలో ఉంటాయని అంటారు.**



### వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యత

ఈ వ్రతం  లక్ష్మీదేవికి అంకితం చేయబడింది. వరలక్ష్మి అంటే వరాలను ప్రసాదించే లక్ష్మీదేవి. భక్తి శ్రద్ధలతో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని  ఆచరించడం ద్వారా అష్టలక్ష్మీ ఆశీస్సులు పుష్కలంగా లభిస్తాయని తద్వారా ధనం, ధాన్యం, ఆయుష్షు, ఆరోగ్యం, సంతానం, విజయం, కీర్తి ప్రతిష్టలు, శాంతి, ఆనందం, శక్తి వంటి అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ముఖ్యంగా పెళ్లయిన వివాహిత మహిళలు తమ కుటుంబం శ్రేయస్సు, భర్త ఆరోగ్యం, దీర్ఘాయుష్షు, పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో నిష్టతో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతం గురించి సాక్షాత్తూ లయకారుడైన పరమేశ్వరుడే పార్వతీదేవికి వివరించినట్లు స్కాంద పురాణం  చెబుతోంది.

### వరలక్ష్మీ వ్రతం పూజా విధానం

పవిత్రత ముఖ్యం: వరలక్ష్మీ వ్రతం ఆచరించే రోజు ఉదయాన్నే నిద్రలేచి తలస్నానం చేసి, ఇంటిని, పూజా గదిని శుభ్రం చేసుకోవాలి. మండప ఏర్పాటు: పూజ గదిలో మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. అనంతరం బియ్యపు పిండితో ముగ్గు వేయాలి. దానిపై కలశం ఏర్పాటు చేయాలి. కలశ స్థాపన: కలశం (ఇత్తడి లేదా వెండి పాత్ర) లో బియ్యం లేదా నీరు పోసి, తమల పాకులు, నాణేలు, పసుపు, కొబ్బరికాయను దానిపై ఉంచాలి. కొబ్బరికాయకు పసుపు, కుంకుమ పెట్టి, అమ్మవారి విగ్రహాన్ని అలంకరించాలి. చీరతో కలశాన్ని అలంకరించడం ఆచారం. అమ్మవారి ప్రతిష్టాపన: కలశం వెనుక లక్ష్మీదేవి పటం లేదా విగ్రహాన్ని ప్రతిష్టించాలి.పూజా సామగ్రి సిద్ధం: పసుపు, కుంకుమ, అక్షతలు, పూలు, పండ్లు, నైవేద్యాలు, తోరాలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకోవాలి.తోరాల తయారీ: తెల్లటి దారాన్ని ఐదు లేదా తొమ్మిది పోగులు తీసుకుని పసుపు రాసి, దానికి ఐదు లేదా తొమ్మిది పూలతో ముడులు వేసి తోరాలను తయారు చేయాలి. ఈ తోరాలను పూజకు ముందు పూజించాలి.

### వరలక్ష్మీ వ్రతం పూజా క్రమం:

పసుపు గణపతి పూజ: ముందుగా పసుపు గణపతిని పూజించాలి. పూజ నిర్విఘ్నంగా జరగాలని ప్రార్థించాలి. పుణ్యాహవచనం: ఇంటిని, పూజా సామగ్రిని పవిత్రం చేయడానికి పుణ్యాహవచనం చేస్తారు.కలశ పూజ: కలశంలోని దేవతలను ఆవాహన చేసి పూజించాలి.వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి: అమ్మవారిని అష్టోత్తర శతనామావళి లేదా ఇతర స్తోత్రాలతో పూజించాలి.తోరాల పూజ: ముందుగా సిద్ధం చేసుకున్న తోరాలను పూజించి, ఒక తోరాన్ని కుడిచేతికి కట్టుకోవాలి.నైవేద్యం: లక్ష్మీదేవికి ఇష్టమైన పిండి వంటలు, పాయసం, వడపప్పు, పానకం వంటి వాటిని నైవేద్యంగా సమర్పించాలి. కథా శ్రవణం: వరలక్ష్మీ వ్రత కథను చదవడం లేదా వినడం చేయడం ఎంతో శుభప్రదం. మంగళ హారతి: పూజ ముగింపులో లక్ష్మీదేవి అమ్మవారికి మంగళ హారతి ఇవ్వాలి.ప్రదక్షిణ చేయాలి: చివరిగా కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రదక్షిణలు చేయాలి.

**శ్రీ పసుపు గణపతి పూజ:**

**శ్లో ॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే**
**దీపత్వం బ్రహ్మరూపో సి జ్యోతిషాం ప్రభురవ్యయః**
**సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చదేహిమే**
(దీపము వెలిగించి దీపపు కుందెకు గంధము,కుంకుమబొట్లు పెట్టవలెను.)
**శ్లో ॥ అగమార్థం తు దేవానాం గమనార్థం తు రక్షసాం**
**కురుఘంటారవం తత్ర దేవతాహ్వాన లాంఛనమ్**
(గంటను మ్రోగించవలెను)

**ఆచమనం**

**ఓం కేశవాయ స్వాహా,ఓం నారాయణాయ స్వాహా,ఓం మాధవాయ స్వాహా,**
(అని మూడుసార్లు ఆచమనం చేయాలి)
**ఓం గోవిందాయ నమః, విష్ణవే నమః,**
**మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః,**
**వామనాయ నమః, శ్రీధరాయ నమః,**
**ఋషీకేశాయ నమః, పద్మనాభాయ నమః,**
**దామోదరాయ నమః, సంకర్షణాయ నమః,**
**వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః,**
**అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః,**
**అధోక్షజాయ నమః, నారసింహాయ నమః,**
**అచ్యుతాయ నమః, జనార్ధనాయ నమః,**
**ఉపేంద్రాయ నమః, హరయే నమః,**
**శ్రీ కృష్ణాయ నమః**

**యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా**
**తయోః సంస్మరణాత్ పుంసాం సర్వతో జయమంగళమ్ ॥**
**లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవహః**
**యేషా మిందీవర శ్యామో హృదయస్థో జనార్ధనః**
**ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం**
**లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥**
**సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే**
**శరణ్యే త్ర్యంబికే దేవి నారాయణి నమోస్తుతే ॥**

**శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః ఉమామహేశ్వరాభ్యాం నమః**
**వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః శచీపురందరాభ్యం నమః**
**అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః శ్రీ సీతారామాభ్యాం నమః**
**నమస్సర్వేభ్యో మహాజనేభ్య నమః**
**అయం ముహూర్తస్సుముహూర్తస్తు**
**ఉత్తిష్ఠంతు భూతపిశాచా ఏతే భూమి భారకాః**
**ఏతేషా మవిరోధేనా బ్రహ్మకర్మ సమారభే ॥**

(ప్రాణాయామం చేసి అక్షతలు వెనుకకు వేసుకొనవలెను.)



సూర్య
www.suryaa.com

**ప్రాణాయామము**
(కుడిచేతితో ముక్కు పట్టుకొని యీ మంత్రము ముమ్మారు చెప్పవలెను)

**ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్**
**ఓం అపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్**

## సంకల్పం:

ఓం మమోపాత్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే, శోభ్నే, ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞాయా ప్రవర్త మానస్య అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే, భరతఖండే మేరోర్దక్షిణదిగ్భాగే, శ్రీశైలశ్య ఈశాన్య (మీరు ఉన్న దిక్కును చెప్పండి) ప్రదేశే కృష్ణ/గంగా/గోదావర్యోర్మధ్యదేశే (మీరు ఉన్న ఊరికి ఉత్తర దక్షిణ ములలో ఉన్న నదుల పేర్లు చెప్పండి) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమాన (ప్రస్తుత సంవత్సరం) సంవత్సరే (ఉత్తర/దక్షిణ) ఆయనే (ప్రస్తుత ఋతువు) ఋతౌ (ప్రస్తుత మాసము) మాసే (ప్రస్తుత పక్షము) పక్షే (ఈరోజు తిథి) తిథౌ (ఈరోజు వారము) వాసరే (ఈ రోజు నక్షత్రము) శుభ నక్షత్రే (ప్రస్తుత యోగము) శుభయోగే, శుభకరణే. ఏవం గుణ విశేషణ విషిష్ఠాయాం, శుభతిథౌ,శ్రీమాన్ (మీ గోత్రము) గోత్రస్య (మీ పూర్తి పేరు) నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య అస్మాకం సహకుటుంబానాం క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ,ఆయురారోగ్య ఐశ్వర్యాభివృ ద్యర్థం, ధర్మార్థ, కామమోక్ష చతుర్విధ ఫల,పురుషార్థ సిద్ధ్యర్థం, ధన,కనక,వస్తు వాహనాది సమృద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం, సర్వాపదా నివారణార్థం, సకల కార్యవిఘ్న నివారణార్థం,సత్సంతాన సిద్ధ్యర్థం, పుత్రపుత్రికానాం సర్వతో ముఖాభివృద్యర్థం, ఇష్టకామ్యార్థ సిద్ధ్యర్థం, శ్రీమత్ క్షీరాబ్ధిశయన దేవతా ముద్దిశ్య శ్రీ క్షీరాబ్ధిశయన దేవతా ప్రీత్యర్థం యావద్భక్తి ధ్యాన,వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే

(అక్షతలు నీళ్ళతో పళ్ళెములో వదలవలెను.)

**తదంగత్వేన కలశారాధనం కరిష్యే**

**కలశారాధనం:**

**శ్లో ॥ కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః**
**మూలే తత్రోస్థితోబ్రహ్మ మధ్యేమాతృగణా స్మృతాః**
**కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా**
**ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః**
**అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః**

(కలశపాత్రకు గంధము,కుంకుమబొట్లు పెట్టి పుష్పాక్షతలతో అలంకరింపవలెను.కలశపాత్రపై కుడి అరచేయినుంచి ఈ క్రింది మంత్రము చదువవలెను.)

**శ్లో ॥ గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు**
**ఆయాంతు దేవపూజార్థం - మమ దురితక్షయకారకాః**
**కలశోదకేన పూజా ద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య**

(కలశములోని జలమును పుష్పముతో దేవునిపైనా పూజా ద్రవ్యములపైన,తమపైన జల్లుకొనవలెను.తదుపరి పసుపు వినాయకునిపై జలము జల్లుతూ ఈ క్రింది మంత్రము చదువవలెను.)

**మం ॥ ఓం గణానాంత్వ గణపతి హవామహే కవింకవీనాముపమశ్రస్తవం**
**జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్**

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి,నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి

**(అక్షతలు వేయవలెను)**

**శ్రీ మహాగణాధిపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి** (నీళ్ళు చల్లవలెను)

**శ్రీ మహాగణాధిపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి**

(నీళ్ళు చల్లవలెను)

**ముఖే శుద్ధా చమనీయం సమర్పయామి శుద్ధోదక స్నానం సమర్పయామి**

(నీళ్ళు చల్లవలెను)

**శ్రీ మహాగణాధిపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి**

(అక్షతలు చల్లవలెను)

**శ్రీ మహాగణాధిపతయే నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి**

(గంధం చల్లవలెను)

**శ్రీ మహాగణాధిపతయే నమః అక్షతాన్ సమర్పయామి**

(అక్షతలు చల్లవలెను)

**ఓం సుముఖాయ నమః,ఏకదంతాయ నమః,కపిలాయ నమః,గజకర్ణికాయ నమః,లంబోదరాయ నమః,వికటాయ నమః,విఘ్నరాజాయ నమః,గణాధిపాయ నమః, ధూమకేతవే నమః,గణాధ్యక్షాయ నమః, ఫాలచంద్రాయ నమః, గజాననాయ నమః, వక్రతుండాయ నమః,శూర్పకర్ణాయ నమః, హేరంబాయ నమః, స్కందపూర్వజాయ నమః, ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః,మహాగణాదిపతియే నమః నానావిధ పరిమళ పత్ర పుష్పపూజాం సమర్పయామి.**
**మహాగణాధిపత్యేనమః ధూపమాఘ్రాపయామి**

(అగరవత్తుల ధుపం చూపించవలెను.)

**ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్**
**సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతో పస్తరణమసి శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం నివేదయామి.**

(బెల్లం ముక్కను నివేదన చేయాలి)

**ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయ స్వాహా ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా ,మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.**

(నీరు వదలాలి.)

**తాంబూలం సమర్పయామి, నీరాజనం దర్శయామి.**
(తాంబూలము నిచ్చి కర్పూరమును వెలిగించి చూపవలెను)

**ఓం గణానాంత్వ గణపతిగ్ హవామహే కవింక వీనాముపమశ్రవస్తవం**
**జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్**
**శ్రీ మహాగణాదిపతయే నమః సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి**
**ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి**
**అనయా మయా కృత యధాశక్తి పూజాయచ శ్రీ మహా గణాధిపతిః సుప్రీతః సుప్రసన్నో వరదో భవతు**

(అనుకొని నమస్కరించుకొని, దేవుని వద్ద గల అక్షతలు ,పుష్పములు శిరస్సున ధరించవలసినది.)

తదుపరి పసుపు గణపతిని కొద్దిగా కదిలించవలెను.

**శ్రీ మహాగణాధిపతయే నమః యధాస్థానం ముద్వాసయామి.**

(శ్రీ మహాగణపతి పూజ సమాప్తం.)

## వరలక్ష్మీ పూజ విధానం:

**కలశ పూజ:** వెండి,రాగి,లేక కంచు గ్లాసులు లేదా పంచపాత్ర,రెండింటిలో శుద్ధ జలము తీసుకొని ఒక దానియందు ఉద్ధారిణి,రెండవదానియందు అక్షంతలు, తమలపాకు, పువ్వు ఉంచుకోవాలి. రెండవ పాత్రకు బయట 3 వైపులా ఉంగరపు వేలుతో గంధం పూసి కుంకుమను పెట్టవలెను. తర్వాత ఆ కలశాన్ని కుడిచేతితో మూసివుంచి, ఇలా అనుకోవాలి.

**కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్ర స్సమాశ్రిత:।**
**మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాత్రు గణా: స్మృతా:॥**
**కుక్షౌతు సాగరా: సరేసప్త దీపా వసుంధరా।**
**ఋగ్వేదొ విధ యజుర్వేద: సామవేదొ హ్యథర్వణ:॥**
**అంగైశ్చ సహితా: సర్వే కలశాంబు సమాశ్రితా:।**
**ఆయంతు దేవ పూజార్థం దురితక్షయ కారకా:॥**

గ్లాసులో నీళ్ళు అమ్మవారిమీద పూజద్రవ్యాల మీద చల్లండి

**గంగేచ యమునే చైవ గొదావరి సరస్వతి।**
**నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధింకురు ॥**



**కలశొదకేన పూజా ద్రవ్యాణి దేవమండపఆత్మానంచ సంప్రొక్ష్య**

(కలశములొని నీటిని పూజ ద్రవ్యములపైన మన పైన చల్లుకోవాలి)

**ఓం అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగ తో పివా**
**యస్మరేత్పుండరీకాక్షం సభాహ్యోభ్యంతరశ్శుచిః**

అని కొద్దిగ అక్షంతలు,కుంకుమ,పసుపు వరలక్ష్మిదేవి పైవేసి,ఆమెను తాకి నమస్కరించాలి.

**ధ్యానమ్:**

**పద్మాసనే పద్మకరే సర్వలోకైకపూజితే**
**నారాయణప్రియే దేవి సుప్రితాభవసర్వదా**
**క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే**
**సుస్థిరాభవమేగేహే సురాసుర నమస్కతే**

అని ఆదేవిని మనస్పూర్తిగా ధ్యానించాలి.

**ఆవాహనం:**

**సర్వమంగళ మాంగల్యే విష్ణువక్షఃస్థలాలయే**
**ఆవాహయామిదేవి త్వాం సుప్రీతాభవసర్వదా**
**శ్రీవరలక్ష్మీదేవతాయైనమః ఆవాహయామి**

(అని దేవిని మనసారా స్వాగతం పలుకుతున్నట్లుగా తలచి ఆహ్వానించి నమస్కరించాలి.)

**ఆసనం:**

**సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్నవిభుషితే**
**సింహాసనమిదం దేవీ స్వీయతాం సురపూజితే**
**శ్రీవరలక్ష్మీదేవతాయైనమః ఆసనం సమర్పయామి**

(కుర్చోమన్నట్లు ఆసనం చూపి పసుపు, కుంకుమ, పూలు, అక్షతలు దేవిపై చల్లవలెను)

**పాద్యం:**

**సువాసిత జలం రమ్య సర్వతీర్థం సముద్భవం,**
**పాద్యం గృహాణదేవీ త్వం సర్వదేవ నమస్కృతే**
**శ్రీవరలక్ష్మీదేవతాం పాద్యం సమర్పయామి**

(అని కాళ్ళు కడుగుకొనుటకు నీళ్ళు ఇస్తున్నట్లు భావించి ఉద్ధరిణితో పంచపాత్రలోని జలమును వరలక్ష్మీదేవిపై చల్లి,రెండు చుక్కల జలము వేరొక పాత్రలోనికి వదలవలెను)

**అర్ఘ్యం:**

**శుద్ధోదకంచ పాత్ర స్థంగంధ పుష్పాది మిశ్రితం,**
**అర్ఘ్యం దాస్యామి తే దేవీ గృహాణ సురపూజితే**
**శ్రీవరలక్ష్మీ దేవతాం అర్ఘ్యం సమర్పయామి**

(అని చేతులు కడుక్కోవడానికి నీరు ఇస్తున్నట్లు భావిస్తూ పంచపాత్రలోని జలమును పువ్వుతో వరలక్ష్మీదేవిపై చల్లి, అర్ఘ్యంపాత్రలో రెండుచుక్కలు వదలవలెను)



**ఆచమనీయం:**

**సువర్ణ కలశానీతం చందనాగరు సమ్యుతం,**
**గృహాణచమనందేవిమయాదత్తం శుభప్రదే**
**వరలక్ష్మీదేవతాం ఆచమనీయం సమర్పయామి**

(అని ముఖము శుభ్రము చేసుకొనుటకు నీరు ఇచ్చునట్లు భావిస్తూ జలమును వేరొక పాత్రలోనికి వదలవలెను.)

**పంచామృత స్నానం:**

**పయోదధీఘృతోపేతం శర్కరా మధుసంయుతం,**
**పంచామృతస్నాన మిదం గృహాణ కమలాలయే**
**శ్రీవరలక్ష్మీదేవతాం పంచామృతస్నానం సమర్పయామి**

(అని స్నానమునకు పంచామృతములతో కూడిన నీరు ఇచ్చినట్లు భావించి, ఆవునెయ్యి, ఆవుపాలు, ఆవుపెరుగు, తేనె, పంచదార కలిపిన పంచామృతమును దేవిపై ఉద్ధరిణితో చల్లవలెను.)

**శుద్ధోదకస్నానం:**

**గంగాజలం మయానీతం మహాదేవ శిరఃస్థితం,**
**శుద్ధోదకమిదంస్నానం గృహాణవిధుసోదరీ**
**శ్రీ వరలక్ష్మీదేవతాం శుద్ధోదకస్నానం సమర్పయామి**

(అని పంచపాత్రలోని శుద్ధమైన నీటినిపువ్వుతో దేవిపై చల్లవలెను.)

**వస్త్ర యుగ్మం:**

**సురార్చితాం ఘ్రియుగళే దుకూలవసనప్రియే,**
**వస్త్ర్యుగ్మం ప్రదాస్యామి గృహాణ హరి వల్లభే**
**శ్రీ వరలక్ష్మీదేవతాం వస్త్రయుగ్మం సమర్పయామి**

(పట్టులేదాశక్తికి తగిన వస్త్రమును దేవికీస్తున్నట్లుగాతలచి పత్తితో చేసుకొన్న వస్త్రయుగ్మమును (ప్రత్తిని గుండ్రని బిళ్ళ గాచేసి తడిచేత్తో పసుపు,కుంకుమ, తీసుకొనిరెండువైపులాద్ది రెండు తయారుచేసుకోవాలి.)శ్రీవరలక్ష్మీదేవికి కలశంపై ఎడమవైపువేయవలెను.

**ఆభరణము: కేయూరకంకణా దేవీ హారనూపుర మేఖలాః విభూషణా న్య మూల్యాని గృహాణ ఋషిపూజితే**

(శ్రీవరలక్ష్మీదేవతాం ఆభరణం సమర్పయామి. బంగారముకాని,వెండికాని, మీ శక్తానుసారం దేవికి ఆభరణం సమర్పించుకోవాలి లేదా అక్షంతలు వేసి నమస్కరించుకోవాలి.)

**ఉపవీతం:**

**తప్త హేమకృతం దేవీ మాంగల్యం మంగళప్రదం,**
**మయాసమర్పితం దేవీ గృహాణ త్వం శుభప్రదే**
**శ్రీవరలక్ష్మీదేవతాం ఉపవీతం సమర్పయామి**

(అని పత్తిని 3లేదా 4 అంగుళములు పొడవుగా మధ్య మధ్యలో పసుపుతో అద్దుతూ నలిపిన యగ్నోపవీతమును దేవికి సమర్పించుకోవాలి)

**గంధం:**

అక్షతాన్ దవళాన్ దివ్యాన్ శాలీయాన్ స్తండులాన్ శుభాన్,
హరిద్రా కుంకుమో పేతాన్ గృహ్యతా మబ్ది పుత్రికే
శ్రీవరలక్ష్మీదేవతాం అక్షతాన్ సమర్పయామి.
(అని అక్షతలు దేవిపై చల్లవలెను.)

**పుష్పపూజ:**

**మల్లికాజాజికుసుమైశ్చంపకైర్వకుళైస్తథా,**
**నీలోత్పలైఃశ్చలళారైఃపూజయామి హరిప్రియే**
**శ్రీవరలక్ష్మీదేవతాం పుష్పైః పూజయామి**

(అని అన్నిరకములపూవులతో దేవిని పూజించవలెను.)

ఈ శోడశోపచార పూర్తి అయినతరువాత అధాంగ పూజ చేయవలెను.

**అధాంగపూజ** - కుడిచేతిలోనికి అక్షంతలు తీసుకొని క్రిందనామములను చదువుతూ అక్షతలను దేవిపైచల్లవలెను.పసుపు,లేదా కుంకుమతోనైనను పూజించవచ్చును.

**చంచలాయై నమః । పాదౌ పూజయామి**
**చపలాయై నమః । జానునీ పూజయామి**
**పీతాంబరాయై నమః । ఊరూం పూజయామి**
**కమలవాసిన్యైనమః । కటిం పూజయామి**
**పద్మాలయాయైనమః । నాభిం పూజయామి**
**మదనమాత్రే నమః । స్తనౌ పూజయామి**
**కంబుకంఠ్యై నమః । కంఠం పూజయామి**
**సుముఖాయై నమః । ముఖం పూజయామి**
**లలితాయైనమః । భుజద్వయం పూజయామి**
**శ్రియైనమః । ఓస్ఠౌ పూజయామి**
**సునాసికాయైనమః । నాసికాః పూజయామి**
**సునేత్రాయై నమః । నేత్రౌ పూజయామి**
**రమాయైనమః । కర్ణౌ పూజయామి**
**కమలాయైనమః । శిరః పూజయామి**
**శ్రీవరలక్ష్మై నమః । సర్వాణ్యంగాని పూజయామి**






**శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళిః**
ప్రతినామమునకు ముందు ఓం అని,చివరకు నమః అని చేర్చు కొని చెప్పవలెను

ఓం ప్రకృత్యై నమః
ఓం వికృత్యై నమః
ఓం విద్యాయై నమః
ఓంసర్వభూతహితప్రదాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం విభూత్యై నమః
ఓం సురభ్యై నమః
ఓం పరమాత్మికాయై నమః
ఓం వాచే నమః
ఓం పద్మాలయాయై నమః
ఓం పద్మాయై నమః
ఓం శుచ్యై నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం హిరణ్మయ్యై నమః
ఓం లక్ష్మ్యై నమః
ఓం నిత్యపుష్టాయై నమః
ఓం విభావర్యై నమః
ఓం అదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః
ఓం కామాక్ష్యై నమః
ఓం క్రోధసంభవాయై నమః
ఓం అనుగ్రహపరాయై నమః
ఓం బుద్ధయే నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓం అమృతాయై నమః
ఓం దీప్తాయై నమః
ఓం లోకశోక వినాశిన్యై నమః
ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోకమాత్రే నమః
ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మహస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమాలాధరాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మగంథిన్యై నమః
ఓం పుణ్యగంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః
ఓం ప్రసాదాభిముఖ్యై నమః



ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః
ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతులాయై నమః
ఓం ఆహ్లోదజనన్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం తుష్ట్యై నమః
ఓం దారిద్ర్య నాశిన్యై నమః
ఓం ప్రీతిపుష్కరిణ్యై నమః
ఓం శాంతాయై నమః
ఓం శుక్లమాల్యాంబరాయై నమః
ఓం శ్రియై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యై నమః
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం ధనధాన్య కర్యై నమః
ఓం సిద్ధయే నమః
ఓం స్త్రైణ సౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశ్మ గతానందాయై నమః
ఓం వరలక్ష్మ్యై నమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్ర తనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం విష్ణు వక్షఃస్థల స్థితాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యై నమః
ఓం నారాయణ సమాశ్రితాయై నమః
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమః
ఓం సర్వోపద్రవ వారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మ విష్ణు శివాత్మికాయై నమః
ఓం త్రికాల్ఙ్ఞాన సంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః
ఓం వరలక్ష్మీ దేవతాయైనమః అష్టోత్తర శతనామపూజాం సమర్పయామి
(అని పూలు అమ్మవారి పాదాలముందు వుంచి నమస్కారంచేసుకోవాలి)

**ధూపం:**
**దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరం**
**ధూపం దాస్యామి దేవేశే గృహాణ కమలప్రియే**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి**
(అని రెండు అగరువత్తులను తీసుకొని వెలిగించి ధూపమ-ను దేవికి చూపించవలెను)

**దీపం:**
**ఘృతావర్తి సంయుక్తం అంధకార వినాశకం**
**దీపం దాస్యామితే దేవీ గృహాణ ముదితా భవ**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః దీపం దర్శయామి**
(అని వెలుగుతున్న దీపమును దేవికి చూపవలెను.)
**ధూపదీపానంతరం ఆచమనీయం సమర్పయామి**
అంటూ ఆచమనం చేయాలి.

**నైవేద్యం:**
**నైవేద్యం షడ్రషోపేతం దధిమధ్వాజ్య సంయుతం**
**నానాభక్ష్య ఫలోపేతం గృహాణ హరి వల్లభే**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః నైవేద్యం సమర్పయామి**
(అని దేవికి ప్రత్యేకంగా చేసిన రకరకాల పిండి వంటలు, పాయసం,పానకం, వడపప్పు, మరియు మహా నైవేద్యం కొరకు చేసిన అన్నం,పప్పు,నెయ్యి,కూరలు,మొదలైనవి అమ్మవద్దపెట్టి నైవేద్యం చేయాలి.)

నైవేద్యం పై పువ్వుతో నీళ్ళు చల్లుతూ ఎడమచేత్తో, గంటవాయిస్తూ
**'ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా , ఓం ఉదానాయ స్వాహా , ఓం సమానాయ స్వాహా , ఓం శ్రీవరలక్ష్మీదేవతాయైనమః నైవేద్యం సమర్పయామీ** అంటూ ఆరుమార్లు ఉద్ధరిణితో దేవికి నివేదనం చూపించాలి.

**నైవేద్యానంతరం**
**హస్తౌ ప్రక్షాళయామీ** (అని ఉద్ధరిణెతో అర్ఘ్యం వదలాలి),
**పాదౌ పేక్షాళయామీ** (అని మరో సారి నీరు అర్ఘ్యం పాత్రలో ఉద్ధరిణెతో నీరు వదలాలి),
**పునః శుద్ధాచమనీయం సమర్పయామి**
(అని ఇంకొక పర్యాయం నీరు వదలాలి)

**పానీయం:**
**ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం**
**పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరం**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పానీయం సమర్పయామి**
(అని భోజనానంతరం నీళ్ళు ఇచ్చినట్లు భావించి కుడిచేత్తో నీటిని చూపుతూ ఎడమచేత్తో గంటవాయించవలెను.)

**తాంబూలం:**
**పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం**
**కర్పూర చూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః తాంబూలం సమర్పయామి**
(అని తమలపాకు,వక్క,సున్నం సుగంధాలతో తాంబూలం ఇవ్వాలి)
ఆ తరువాత **శుధ ఆచమనీయం సమర్పయామి**
(అంటూ ఉద్దరిణితో నీరు అర్ఘ్యపాత్రలో వదలాలి)

**నీరాజనం:**
**నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం**
**తుభ్యం దాస్యామ్యహం దేవీ గృహ్యతాం విష్ణువల్లభే**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః నీరాజనం సమర్పయామి**
(అంటూ కర్పూరము వెలిగించి దేవికి హారతి ఇవ్వవలెను. తరువాత కర్పూర హారతి ఒక పక్కన పెట్టి ఒక చుక్క పంచపాత్రలోని నీరు హారతి పల్లెంలో వేయవలెను.)

**మంత్రపుష్పం:**
**పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే**
**నారాయణే ప్రియే దేవీ సుప్రీతో భవసర్వదా**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః మంత్రపుష్పం సమర్పయామి**
(అని కొన్ని పూలు, అక్షతలు తీసుకొని లేచి నిలబడి నమ-స్కరించి ఈ పూవులు, అక్షంతలు దేవిపై వేసి కూర్చోవలెను.)

**ప్రదక్షణ:**
**యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ**
**తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే**
**పాపోహం పాప కర్మాహం పాపాత్మ పాపసంభవః**
**త్రాహి మాం కృపయాదేవి శరణాగతవత్సలే**
**అన్యధా శరణంనాస్తి త్వమేవ శరణంమమ**
**తస్మాత్కారుణ్య భావేన రక్షరక్ష జగధారిణి**
శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః ప్రదక్షిణం సమర్పయామి.
(అని చదువుతూ ఆత్మప్రదక్షిణ చేసుకోవాలి)

**నమస్కారం:**
**నమస్తే లోక్యజననీ నమస్తే విష్ణువల్లభే**
**పాహిమాం భక్తవరదే వరలక్ష్మీ నమో నమః**
**శ్రీ వరలక్ష్మీ దేవతాయైనమః నమస్కారాన్ సమర్పయామి**
(అని మనస్ఫూర్తిగా దేవికి నమస్కరించవలెను.పిమ్మట చేసి ఉంచుకొన్న తోరములను ఒక పళ్ళెములో పెట్టి పసుపు, కుంకుమ,అక్షతలతో పూజించవలెను. 9 వరసలు 9 ముడులు కలిగిన తోరమును 9 నామములతో పూజిస్తారు.

**తోరపూజ:**
తోరమును అమ్మవారి వద్ద ఉంచి అక్షతలతో ఈ క్రింద విధముగా పూజించవలెను.

**ఓం కమలాయైనమః ప్రథమగ్రంథిం పూజయామి**
**ఓం రమాయైనమః ద్వితీయగ్రంథిం పూజయామి**
**ఓం లోకమాత్రే నమః తృతీయగ్రంథిం పూజయామి**
**ఓం విశ్వజనన్యైనమః చతుర్థగ్రంథిం పూజయామి**
**ఓం మహాలక్ష్మీనమః పంచమగ్రంథిం పూజయామి**
**ఓం క్షీరాబ్ధితనయాయైనమః షష్టమగ్రంథిం పూజయామి**
**ఓం విశ్వసాక్షిణ్యైనమః సప్తమగ్రంథిం పూజయామి**
**ఓం చంద్రసోదర్యైనమః అష్టమగ్రంథిం పూజయామి**
ఓం శ్రీవరలక్ష్మీయైనమః నవమగ్రంథిం పూజయామి
%% ఈ క్రింది శ్లోకములు చదువుతూ తోరము కట్టుకొనవలెను.

**బధ్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం**
**పుత్రపౌత్రాభివృద్ధించ మమ సౌభాగ్యం దేహిమే రమే**
(అన్న శ్లోకాన్ని చదువుతూ తోరం కట్టుకోవాలి)

**వాయనం:**
**వాయనమిచ్చునపుడు, ఈ క్రింది శ్లోకమును చదువుచు ఇవ్వవలెను.**
**ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తితః**
**దాతవ్యం ద్వాదహాపూపం వాయనం హిద్విజాతయే**
**ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వై దదాతిచ**
**ఇందిరా తారకోబాభ్యాం ఇందిరాయై నమోనమః**
**శ్రీవరలక్ష్మీదేవతాయైనమః వాయనదానం సమర్పయామి.**
(అని అమ్మవారికి పసుపు, కుంకుమ, జాకెట్టు, చీర, గాజులు, శనగలు, పూర్ణంబూరె/ కుడుములు ఉన్న వాయనం ఇవ్వాలి)

# శ్రీ వరలక్ష్మీ వ్రత కథ



శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూతుడు ఇట్లు చెప్పుచున్నాడు. మ-నులారా! స్త్రీలకు సౌభాగ్యదాయకమైన వ్రతమును ఒకదానిని శివుడు పార్వతికి తెలియచెప్పెను. లోకోపకారమునకై దానిని మీకు వివరంగా వివరిస్తాను. శ్రద్ధగావినవలసిందన్నాడు.
పూర్వం శివుడు ఒకనాడు తన భస్మసింహాసనంపై కూర్చొని ఉండగా ఇంద్రాది ఇతర దిక్పాలకులు, నారద మహర్షి స్తుతి స్తోత్రములతో పరమేశ్వరుడ్ని కీర్తిస్తున్నారు. ఆ మహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడ్ని ఉద్దేశించి నాథా! స్త్రీలు సర్వసౌఖ్యములు పొంది పుత్ర పౌత్రాభివృద్ధిగా తరిం చుటకు తగిన వ్రతమునొకదానిని ఆనతీయవలసినదని అడిగినది. అందుకు ఆ త్రినేత్రుడు మిక్కిలి ఆనందించిన వాడై దేవీ! నీవు కోరిన విదముగా స్త్రీలను ఉద్ధరించు వ్రతమొకటున్నది, అది వరలక్ష్మీ వ్రతం, దాని విధివిధానం వివరిస్తాను విను. శ్రావణ మాసంలో పౌర్ణమి రోజుకు ముందువచ్చు శుక్రవారం నాడు ఈ వ్రతమును చేయవలెనని పరమేశ్వరుడు పార్వతికి చెప్పెను. పార్వతీ దేవి దేవా! ఈ వరలక్ష్మీవ్రతమునకు ఆది దేవతగా ఎవరిని చేసిరి? ఈ వ్రతమును చేయవలసిన విధానమును తెలియచెప్పమని పార్వతి అడిగినది.
కాత్యాయనీ! ఈ వరలక్ష్మీవ్రతమును వివరంగా చెబుతాను భక్తి శ్రద్ధలతో విను. పూర్వకాలంలో మగధ దేశంలో కుండినము అనబడు పట్టణమొకటుండేది. ఆ పట్టణము బంగారు కుడ్యములతో రమణీయముగా ఉండేది. ఆ పట్టణములో చారుమతి అనబడు ఒక బ్రాహ్మణ స్త్రీ ఉండేది. ఆమె మిగుల సుగుణవతి, వినయ విధేయతలు, భక్తి గౌరవాలు గల యోగ్యురాలు. ప్రతిరోజూ ప్రాతఃకాల గృహకృత్యాలు పూర్తి చేసుకొని అత్తమామలను సేవించుకొని మితముగా సంభాషిస్తూ జీవిస్తుండేది. వరలక్ష్మీవ్రతానికి ఆది దేవతయైన వరలక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయమున చారుమతికి కలలో సాక్షాత్కరించింది. ఓ చారుమతి! నీ యందు అనుగ్రహము కలిగినదానను, ఈ శ్రావణపౌర్ణమి నాటికి ముందువచ్చు శుక్రవారము నాడు నన్ను పూజించుము. నీవు కోరిన వరాలను కానుకలను ఇచ్చెదనని చెప్పి అంతర్ధానమయ్యెను.
చారుమతి అత్యంత ఆనందమును పొంది హే జననీ! నీ కృపాకటాక్షములు కలిగినవారు ధన్యులు, వారు సంపన్నులుగా, విద్వాంసులుగా అయ్యెదరు. ఓ పావనీ! నా పూర్వజన్మసుకృతమువలన నీ పాద దర్శనం నాకు కలిగినది అని పరిపరి విధాల వరలక్ష్మీదేవిని స్తుతించినది. చారుమతి మేల్కొని, అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియచెప్పింది. వారు మిక్కిలి ఆనందించినవారై చారుమతిని వరలక్ష్మీవ్రతమును చేసుకోవలసిందని చెప్పారు. ఊరిలోని వనితలు చారుమతి కలను గురించి విన్నవారై పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం కోసం ఎదురుచూస్తున్నారు. శ్రావణ శుక్రవారం రోజున చారుమతి, గ్రామంలోని స్త్రీలు ఉదయాన్నే లేచి తలారాస్నానం చేసి పట్టు వస్త్రాలు ధరించి అందరు చారుమతి గృహానికి చేరుకొన్నారు.
ఆమె గృహంలో మండపం ఏర్పరచి ఆ మండపంపై బియ్యం పోసి పంచపల్లవాలు రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలగు పల్లవములచే కలశం ఏర్పాటుచేసి వరలక్ష్మీదేవిని సంకల్ప విధులతో “సర్వమంగల మాంగళ్యేశివే సర్వార్ధసాధికే శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే” అని ఆహ్వానించి ప్రతిష్టించుకున్నారు. అమ్మవారిని షోడశోపచారాలతో పూజించారు. భక్ష్య,భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరమును చేతికి కట్టుకున్నారు. ప్రదక్షిణ నమస్కారాలు చేసారు.
మొదటి ప్రదక్షిణ చేయగానే కాళ్ళకు అందియలు ఘల్లు ఘల్లున మ్రోగాయి. రెండవ ప్రదక్షిణ చేయగానే హస్తములకు నవరత్న ఖచిత కంకణాలు దగద్ధగాయమానమయ్యాయి. మూడవ ప్రదక్షిణచేయగా అందరూ సర్వాభరణ భూషితులయ్యారు. చారుమతి యొక్క వరలక్ష్మీవ్రతం ఫలితంగా ఇతర స్త్రీలయొక్క ఇళ్ళు ధన, కనక, వస్తు వాహనములతో నిండిపోయాయి. ఆయా స్త్రీల ఇళ్ళనుండి గజతురగ రధ వాహనములు వచ్చి వారిని ఇళ్ళకు తీసుకువెళ్ళాయి. వారంతా మార్గమధ్యంలో చారుమతిని మిక్కిలి పొగుడుతూ ఆమెకు వరలక్ష్మీ కలలో సాక్షాత్కరించి అనుగ్రహించగా ఆమె వరలక్ష్మీవ్రతంతో తామందరిని మహద్భాగ్యవంతులను చేసినదని పొగిడిరి. వారంతా ప్రతీ సంవత్సరం వరలక్ష్మీ వ్రతం చేసి సకలసౌభాగ్యములతో సిరిసంపదలు కలిగి సుఖజీవనం గడిపి అనంతరం ముక్తిని పొందారు.
మునులారా! మహర్షులారా! మముక్షువులారా! శివుడు పార్వతికి ఉపదేశించిన వరలక్ష్మీవ్రతాన్ని సవిస్తారంగా మీకు వివరించానన్నాడు సూతమహర్షి.
ఈ కథ విన్నా, ఈ వ్రతం చేసినా, ఈ వ్రతం చేసినప్పుడు చూసినా సకల సౌభాగ్యాలు, సిరిసంపదలు, ఆయురారోగ్యైశ్వర్యాలు సిద్ధిస్తాయి.



విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ జంటగా నటించిన తమిళ చిత్రం 'తలైవన్ తలైవి' తెలుగులో 'సార్ మేడమ్' అనే టైటిల్ తో ఈరోజు విడుదలైంది. పాండిరాజ్ దర్శకత్వం వహించిన ఈ ఫ్యామిలీ డ్రామా టీజర్, ట్రైలర్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. దీంతో మంచి అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ మూవీ ఎలా ఉందో రివ్యూలో తెలుసుకుందాం.

**కథ** అగసవీరన్ (విజయ్ సేతుపతి) తన కుటుంబంతో కలిసి ఒక టిఫిన్ సెంటర్ నడుపుతాడు. పెరారసి (నిత్య మీనన్) అని పిలుచుకునే అరసిని పెళ్లి చేసుకుంటాడు. కొత్తగా పెళ్ళైన జంట మధ్య వైవాహిక జీవితం మొదట్లో సజావుగా సాగుతుంది. కానీ అతి త్వరగానే ఇద్దరి మధ్య గొడవలు స్టార్ట్ అవుతాయి. వంట, ఇంటి పనులు, అలవాట్లు. ఈ గొడవలు పెద్దవై, డివోర్స్ వరకు వెళతాయి. ఆ తరువాత జరిగే ఓ సంఘటనతో మూవీ ఊహించని మలుపు తిరుగుతుంది. ఇక దంపతుల మధ్య జరిగే వ్యక్తిగత సంఘర్షణ కుటుంబ సమస్యగా మారుతుంది. అసలు హీరోహీరోయిన్ మధ్య గొడవకు కారణం ఏమిటి? అసలు ట్విస్ట్ ఏమిటి? వాళ్ళు చివరికి రాజీపడతారా లేదా విడాకులు తీసుకుంటారా ? అనేది మూవీ స్టోరీ.

**విశ్లేషణ** దర్శకుడు పాండిరాజ్ ఈ సినిమా ద్వారా నిజ జీవితంలో రిలేషన్షిప్ లోని సమస్యలను తెరపై సహజంగా చూపించాలని అనుకున్నారు. కానీ ఆయన అనుకున్న పాయింట్ ను తెరపై ప్రేక్షకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దడంలో ఫెయిల్ అయ్యారు. రొటీన్ స్టోరీ కావడంతో బెడిసికొట్టింది. స్క్రీన్ ప్లే ఈ సినిమాకు బిగ్గెస్ట్ మైనస్. మూవీ ఫస్టాఫ్ లో యోగి బాబు, హీరోహీరోయిన్ల గొడవల సన్నివేశాలు నవ్విస్తాయి. కానీ రానురానూ అవే సీన్లు చిరాకు పుట్టిస్తాయి. గ్రామీణ నేపథ్యం, టిఫిన్ సెంటర్ సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. సెకండాఫ్ నీరసంగా అనిపిస్తుంది. క్లైమాక్స్ ముందు వచ్చే ఓ సీన్ హైలెట్ గా ఉంటుంది.విజయ్ సేతుపతి సహజమైన నటన, కామెడీ టైమింగ్ అద్భుతం. నిత్యా మీనన్ తన పాత్రలో అదరగొట్టింది. వీళ్ళ కెమిస్ట్రీ సినిమాకు ప్రాణం. సంతోష్ నారాయణన్ సంగీతం ఫీల్-గుడ్ మూడ్ను ఇస్తుంది. ఇక రన్ టైం 2 గంటల 46 నిమిషాలు ఉండడంతో మూవీని సాగదీసినట్టు అనిపిస్తుంది. కొన్ని సన్నివేశాలు కట్ చేస్తే బాగుండేది. తెలుగు వెర్షన్ డబ్బింగ్ నిరాశ పరుస్తుంది.




నిర్మాణ విలువలు స్టాండర్డ్ గా ఉన్నాయి.

ప్లస్ పాయింట్స్ నటన, సంగీతం
మైనస్ పాయింట్స్ ',వీక్ స్క్రీన్ప్లే, రన్ టైం, తెలుగు డబ్బింగ్

మొత్తానికిజినిత్యా మీనన్, విజయ్ సేతుపతి కోసం ఓసారి చూడదగ్గ మూవీ.

---

రౌడీ హీరో విజయ్ దేవరకొండకు హిట్ లేక దాదాపు 7 ఏళ్లు అవుతుంది. ఎలాంటి సినిమా వచ్చినా.. బాక్సాఫీస్ ముందు కమర్షియల్గా ఫెయిల్ అవుతూనే ఉన్నాయి. అలాంటి టైంలో విజయ్ తన స్టైల్ కాస్త మార్చుకుని చేసిన మూవీనే ఈ కింగ్డమ్. జర్సీ సినిమా చేసిన గౌతమ్ తిన్ననూరి డైరెక్టర్. సినిమాపై హైప్ పెంచుతూ వార్తల్లో నిలిచే నాగ వంశీ నిర్మాత. నాగ వంశీ సినిమాకు చాలా హైప్ ఇచ్చాడు. ఎలాంటి రివ్యూలు రాసుకున్న పర్లేదు అంటూ ఈ మూవీ పై ఓ స్టేట్మెంట్ కూడా ఇచ్చాడు ఆయన. అలాంటి మూవీ నేడు థియేటర్స్ లోకి వచ్చింది. మరి ఇది విజయ్ హిట్ ఇచ్చిందా ? నాగ వంశీ చెప్పినట్టు మూవీ అంత బాగుందా అనేది ఈ రివ్యూలో చూద్దాం

**కథ :** సూర్య / సూరి (విజయ్ దేవరకొండ) ఓ సాధారణ కానిస్టేబుల్. తన అన్నయ్య శివ (సత్యదేవ్) చిన్నప్పుడే ఇంటి నుంచి పారిపోతాడు. అతని కోసం సూరి వెతుకుతూనే ఉంటాడు. అయితే ఈ క్రమంలో సూరికి పోలీస్ కమిషనర్ ఓ మిషన్ కోసం పని చేయాలని అంటాడు. ఏజెంట్గా మారి ఈ మిషన్ చేస్తే అన్న శివను తిరిగి ఇంటికి తీసుకురావొచ్చు అని అంటాడు. దానికి సూరి ఒప్పుకుంటాడు. సూరికి ఇచ్చిన మిషన్ ఏంటి ? సూరి అన్న శివ శ్రీలంకలో ఏం చేస్తాడు ? భాగ్యశ్రీ బోర్సె పాత్ర ఏంటి ? మురుగన్ (మలయాళ నటుడు వెంకటేష్) చేసే పనులు ఏంటి ? శివ %-% మురుగన్ మధ్య ఉన్న వైరం ఏంటి ? చివరికి శివను సూరి ఇంటికి తీసుకొచ్చాడా లేదా ? సూరి చేసే మిషన్ ఏం అయింది ? అనేవి తెలుసుకోవాలంటే థియేటర్స్ లో ఈ మూవీని చూడాల్సిందే.

**విశ్లేషణ :** గౌతమ్ తిన్ననూరి అంటే అందరికీ జర్సీ మూవీ గుర్తొస్తుంది. అందులో ఉండే ఎమోషన్స్ అందరినీ కట్టిపడేశాయి. ఆ ఎమోషన్స్ సీన్స్ను డీల్ చేయడంలో గౌతమ్ చాలా సక్సెస్ అయ్యాడు ఆ మూవీకి. అందుకే ఆ మూవీ హిట్ అయింది. అందుకే హిందీలో కూడా చేశారు. ఇప్పుడు గౌతమ్ ఆయన సరిగ్గా డీల్ చేసే మోషన్స్, సెంటిమెంట్ జానర్ను దాటి ఈ మూవీ చేశాడు. డైరెక్టర్లు ఎప్పుడూ ప్రయోగాలు చేసినా.. కాస్త జాగ్రత్తలు తీసుకోవాలి. ఆ ప్రయోగాలు బెడిసి కొడితే, వచ్చి ట్రోల్స్ అన్నీ ఇన్నీ కాదు. అలా గౌతమ్ తన




ప్రయోగం కొంత వరకు ఫెయిల్ అయిందనే చెప్పొచ్చు. ఆయనకు బాగా తెలిసిన ఎమోషన్స్ సీన్స్ను కింగ్డం మూవీలో పండించలేకపోయాడు. సినిమాలో మెయిన్ పాత్రలు, సినిమా మెయిన్ థీమ్ పైన కూడా ఈ లోపం కనిపిస్తుంది. ఈ మూవీలో పెద్దగా కథ కూడా ఉన్నట్టు ఏం కనిపించదు. అంతా సెకండ్ పార్ట్లోనే అని అనుకున్నాడేమో డైరెక్టర్. నిజానికి ఈ మూవీని రెండు పార్ట్లో కాకుండా ఒకే పార్ట్లోనే క్లోజ్ చేయొచ్చు. సెకండ్ పార్ట్ కోసం ఆలోచించి.. ఈ సినిమాను పూర్తి చేయాలని ఎక్కువగా ల్యాగ్ చేస్తూ సినమాను కంప్లీట్ చేశాడు. ఆ.. ల్యాగ్ ను తగ్గించి%ొ% మిగతా కథను మొత్తం ఇక్కడే చూపించే స్కోప్ ఉంది.
ఇంటర్వెల్లోనే సత్యదేవ్ %-% విలన్ వెంకటేష్ మధ్య జరిగే వార్ పెట్టేసి.. సెకండాఫ్లో పాండియన్ పెద్ద కొడుకు ఎంట్రీ ఇచ్చేసి%ొ% తర్వాత హీరో లక్ష్యాన్ని పూర్తి చేస్తే సరిపోయేది. కానీ, హీరోకు ఎక్కువ ఎలివేషన్స్ సీన్స్ పడాలని.. సినిమాను లాగుతూ వచ్చారు. అదే మైనస్ అయిపోయింది. బహుశా చిత్ర యూనిట్ కి సెకండ్ హాఫ్ ల్యాగ్ ఉంది అని అనిపించడం వలనే కావచ్చు. ఈ సినిమా నుంచి విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ ను సినిమాలో లేకుండా కట్ చేశారు.ఒక వేళ రెండు పార్టులు తప్పదు అంటే, అంటే ఈ పార్ట్లో కథనాన్ని మరింత పకడ్బందీగా రాసుకోవాల్సింది. ఫస్టాఫ్లో ల్యాగ్ ఉ న్నా.. హీరోకు పడ్డ ఎలివేషన్స్, అనిరుధ్ ఇచ్చిన మ్యూజిక్ బయటపడేశాయి.
కానీ, సెకండాఫ్లో మాత్రం అలాంటి మ్యాజిక్ జరగలేదు. ఇంకా ఎంత సేపు చూడాలి అనే ఫీల్ వచ్చేలా రాసుకున్నాడు ఆ సెకండాఫ్. క్లైమాక్స్ మాత్రం పర్లేదు. దానికి అనిరుధ్ మ్యూజిక్ యాడ్ అవ్వడం ప్లస్ అయింది. కానీ, ఆడియన్స్ కి అప్పటికే సినిమా ల్యాగ్ అయి-ఁపోయింది అనే ఫీల్ వచ్చేస్తుంది దీనికి తోడు క్లైమాక్స్ లో ఏదో మిస్ అయింది అని కూడా అనిపిస్తుంది. అసంతృప్తిగా మిగిలినా%ొ% రెండు పార్ట్ కు లీడ్ ఇచ్చినా.. అది ఎందుకో కనెక్ట్ అవ్వలేదు.
ఇక ఫర్ఫామెన్స్ విషయానికి వస్తే విజయ్ దేవరకొండ బాగా చేశాడు. ముఖ్యంగా ఆయన లుక్స్ బాగున్నాయి. సత్య దేవ్ ఎప్పటిలానే అస్సలు మైనస్ చెప్పలేం. వెంకటేష్ విలనిజానికి మంచి మార్కులే పడుతాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సె ఏజెంట్ అని చూపించినా%ొ% ఆమెకు నటించే స్కోప్ సినిమాలో లేదు. ఇక మిగతా పాత్రల గురించి చెప్పడానికి పెద్దగా ఏం లేదు.
అలాగే అనిరుధ్ అన్ని సినిమాలకు న్యాయం చేసినట్టే కింగ్డం మూవీకి కూడా నూటికి నూరు శాతం న్యాయం చేశాడు. సినిమాలో హీరో ఓ పడవ లాగే సీన్ ఉంటుంది. అచ్చం అలానే, అనిరుధ్ సినిమాను లాగి కాపాడే ప్రయత్నం చేశాడు. నవీన్ నూలీ పనితనంలో లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సినిమా మొత్తంలో 15 నుంచి 20 నిమిషల వరకు ట్రిమ్ చేసే అవకాశం ఉంది. నిర్మాణ విలువలు బాగున్నాయి.

ప్లస్ పాయింట్స్ : విజయ్ దేవరకొండ, బ్యాగ్రౌండ్ మ్యూజిక్, ఫస్టాఫ్
మైనస్ పాయింట్స్ : ల్యాగ్ సీన్స్, సెకండాఫ్, సెకండ్ పార్ట్కి లీడ్

మొత్తంగా : ఓ ల్యాగ్ సినిమాను అనిరుధ్ తన భూజాలపై మోసే ప్రయత్నం చేశాడు

# యువ పెట్టుబడిదారుల కోసం పదవీ విరమణ ప్రణాళిక మార్గనిర్దేశనం

యువతలో అధిక శాతం మందికి , పదవీ విరమణ అనేది సుదూర మైలురాయిలా అనిపించవచ్చు. కానీ వాస్తవానికి, అది కనిపించే దానికంటే చాలా దగ్గరగా ఉంటుంది. భారతీయుల ఆయుః ప్రమాణాలు పెరిగాయి. కుటుంబాలు చిన్నవి అవుతున్నాయి. ద్రవ్యోల్బణంతో పాటు ఆరోగ్య సంరక్షణ ఖర్చులు కూడా గణనీయంగా పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో బాగా పరిశోధించబడిన, ఆలోచనాత్మకమైన పదవీ విరమణ ప్రణాళిక అందరికీ తప్పనిసరి. అయినప్పటికీ, యుక్త వయసులోనే తమ పెట్టుబడులను ప్రారంభించడం అనేది మరింత అధిక ప్రయోజనం కలిగిస్తుంది.
విజయవంతమైన పదవీ విరమణ ప్రణాళికను రూపొందించే దిశలో మొదటి అడుగు – మీరు ఎప్పుడు పదవీ విరమణ చేయాలనుకుంటున్నారనే దానిపై దృఢమైన నిర్ణయంతో సహా స్పష్టమైన, నిర్దిష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం. భారతదేశంలో, సాధారణంగా 60 సంవత్సరాల వయసు పదవీ విరమణ వయసుగా పరిగణించబడుతుంది, కానీ జీవనశైలి ఆకాంక్షలు, ఆర్థిక లక్ష్యాలు, ఆరోగ్య దృక్పథాన్ని బట్టి ఇది ప్రతి వ్యక్తికి భిన్నంగా ఉండవచ్చు ఇక రెండవది, మీ పదవీ విరమణ తరువాత మీరు ఏమి చేయాలనుకుంటున్నారు ? అంటే, మీరు ప్రయాణించాలనుకుంటున్నారా, స్వచ్ఛందంగా సేవ చేయాలనుకుంటున్నారా లేదా మీ అభిరుచిని కొనసాగించాలనుకుంటున్నారా అనే దానిపై మీకు కావలసిన పదవీ విరమణ తర్వాత జీవ-నశైలిని నిర్ణయించుకోవడం. మీ లక్ష్యం ఎంత నిర్దిష్టంగా ఉంటే, ఆర్థిక రోడ్మ్యాప్ అంత ఖచ్చితమైనదిగా ఉంటుంది. అంటే ప్రస్తుత









ఖర్చులు , ద్రవ్యోల్బణంతో సహా భవిష్యత్తులో వచ్చే మార్పులను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఆ జీవనశైలికి ఎంత ఖర్చవుతుందో మీరు అంచనా వేయాలి. అన్ని లెక్కలు వేసిన తర్వాత, మీరు మీ పెట్టుబడి వ్యూహానికి అనుగుణంగా పొదుపు లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. యువ పెట్టుబడిదారులకు సమయం అత్యంత శక్తివంతమైన ఆస్తి కాబట్టి, మీరు ఎంత త్వరగా దీనిని ప్రారంభిస్తే, దీర్ఘకాలిక ప్రయోజనం అంత ఎక్కువగా ఉంటుంది.
జీవిత తొలిదశలోనే పొదుపు చేయడం ప్రారంభించడం వల్ల మీరు కంపౌండింగ్ యొక్క శక్తిని మీ ప్రయోజనం కోసం ఉపయోగించుకోగలుగుతారు. ఉదాహరణకు, మీ 20 ఏళ్లలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ (%ూ×్రూ%) పెట్టుబడులను ప్రారంభించడం వల్ల చిన్న మొత్తాలతో కూడా కాలక్రమేణా గణనీయమైన మొత్తంలో నిధులను జమ చేయవచ్చు , పదవీ విరమణ సమయంలో లేదా ముందస్తు పదవీ విరమణ సమయంలో ఇది ఆర్థిక భద్రతను అనుమతిస్తుంది.
ముందుగానే పొదుపు ప్రారంభించడం వల్ల మరొక ప్రధాన ప్రయోజనం ఏమిటంటే, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ వంటి అధిక-వృద్ధి పెట్టుబడి ఎంపికలను సద్వినియోగం చేసుకోవడానికి ఇది మిమ్మల్ని అనుమతిస్తుంది, ఇవి స్వల్పకాలంలో అస్థిరంగా పరిగణించబడతాయి కానీ దీర్ఘకాలంలో బాగా పనిచేస్తాయి, సమయం ఉన్న యువ పెట్టుబడిదారులకు ఇవి అనువైనవి.
మీరు లక్ష్యాలను నిర్దేశించుకున్న తర్వాత, పెట్టుబడి వ్యూహాలను రూపొందించుకుని, పొదుపు చేయడం ప్రారంభించిన తర్వాత, మీకు కావలసిందల్లా క్రమశిక్షణతో కూడిన ఆర్థిక విధానం. మీరు మీ నెలవారీ ఖర్చులన్నింటినీ జాబితా చేయడం ద్వారా ప్రారంభించవచ్చు, ఇది మీకు డబ్బు గురించి స్పష్టమైన చిత్రాన్ని ఇస్తుంది. అనవసరమైన ఖర్చులను గుర్తించడంలో మీకు సహాయపడుతుంది. మీరు దీన్ని ఖచ్చితంగా పాటిస్తే, మీరు అవసరమైన నిధులను పొదుపుకు కేటాయించగలుగుతారు, ఇది మీ పెట్టుబడి లక్ష్యాలన్నింటినీ సాధించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.
పదవీ విరమణ ప్రణాళిక అంటే డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదు, మీ భవిష్యత్తును భద్రపరచడం గురించి. ముందుగానే పొదుపు ప్రారంభించడం వల్ల యువ పెట్టుబడిదారులకు ఎంపికలు, విశ్వాసం మరియు వారి స్వంత నిబంధనల ప్రకారం జీవితాన్ని గడిపే సామర్థ్యం లభిస్తుంది.



– కె. వి. సనీల్ కుమార్,
అసోసియేట్ డైరెక్టర్,
జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



# 3.8.2025 నుంచి 9.8.2025 వరకు

# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)




## మేషరాశి

**అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు కృతిక 1వ పాదము**

వారం ప్రారంభంలో జీవిత భాగస్వామి, కుటుంబ సభ్యులకి సహకారం, మీ ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం, ఆరోగ్యము తగిన శ్రద్ధ తీసుకోవాలి. చాలాకాలంగా ఎదురుచూస్తున్న ఆర్థిక విషయాలు ,మైత్రి బంధాలు సామాన్యం. ఆర్థిక సంబంధమైన విషయాలలో వాగ్వాదాలలో, అనవసరమైన ఖర్చులకి దూరంగా ఉండాలి, వైరాగ్యాన్ని అధిగమించాలి. వృత్తిపరమైన విషయాల్లో తగిన శ్రద్ధ తీసుకొని ముందుకు వెళ్లాలి. ఆధ్యాత్మికత పెరుగుతుంది, దైవచింతన సంకల్పబలంతో అనుకున్నది సాధిస్తారు. విదేశీ వ్యవహారాలకు సంబంధించిన విషయాలలో ధన రాబడి, తండ్రి ఆరోగ్యం, ఆకస్మిక విషయాలు, విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్య, వ్యాపార వ్యవహారాలు కొంత ఆందోళనను, అశాంతిని కలిగిస్తాయి. నిరాసా నిస్పృహాలను అధిగమించాలి, ఎదురుచూస్తున్న విషయాలలో సంతోషకరమైన వార్తలు అందుకుంటారు. చివరిలో నెట్వర్క్ను పెంపొందించుకుంటారు. మానసిక ప్రశాంతతను పెంపొందించుకునేందుకు యోగా మెడిటేషన్ చేయాలి.

## వృషభరాశి

**కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు**

వారం ప్రారంభంలో స్వార్ధపరులకి దూరం ఉండాలి.మీ చుట్టూ ఉన్న సంఘంలో గుర్తింపు గౌరవం, ఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన పనుల జరగడానికి సూచనలు. మిత్రుల సహకారం, పేరు ప్రఖ్యాతలు పెరుగుతాయి. రోగ నిరోధక శక్తి, శత్రు రోగ రుణాల మీద విజయాన్ని సాధిస్తారు. ఆశించిన పనులలో విజయం, ఆర్థిక లాభం, ఆగుతూ వస్తున్న అనేకమైన మిశ్రమంగా పనులు ముందుకువెళతాయి. అనవసరమైన ఖర్చులు నియంత్రించుకో గలుగుతారు. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతారు. మీ మీద మీకు నమ్మకం, స్థిరమైన అభిప్రాయాలు. మధ్యలో వ్యాపార విస్తరణ స్నేహ సంబంధాలు బలపడతాయి, నూతన పరిచయాలు విందు వినోదాలు, భాగస్వామ్య వ్యవహారాలలో పెట్టుబడులకి ఆలోచనలు, జీవిత భాగస్వామితో నూతన ప్రదేశాలకి వెళ్ళడానికి అవకాశాలు. వారం మధ్యలో ప్రయాణాల్లో చికాకుల్ని, అధిగమించాలి. వృత్తి, సంతాన సంబంధమైన విషయాలు తో అధిక శ్రమ. తదుపరి సామాజిక సేవలో పాల్గొనుట, పెద్దల ఆశీస్సులు. వారం ప్రారంభంలో

## మిధునరాశి

**మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు**

స్వార్ధంతో ఇబ్బందిపెట్టే వ్యక్తులతో చికాకులు, కోర్టు వ్యవహారాలు, ఆర్థిక విషయాలు, పోటీలు సామాన్యము. రుణాలు చెల్లిస్తారు, శ్రమతో వృత్తిని పుణ్యాలను పెంచుకుంటారు. ఆరోగ్యం సామాన్యముగా ఉంటుంది, సంతానమునకు అభివృద్ధి, ఆర్థిక విషయాల కోసం ఎక్కువ ఆలోచనలు చేస్తారు. తగిన గుర్తింపు గౌరవం. భాగస్వామి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మైత్రి బంధాలు బలపడతాయి. కంటి ఆరోగ్యంలో శ్రద్ధ తీసుకోవాలి, ఆహార నియమాలు పాటించాలి, ఆకస్మిక: విమర్శలకు, సోదర వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మధ్యవర్తిత్వం పనికిరాదు. వారం చివరిలోవృత్తి సంబంధమైన విషయాలలో అధిక శ్రమతో ముందుకు వెళతారు.ఉన్నత స్థాయి వ్యక్తులతో మాటామంతి. నూతన వృత్తులకు ప్రయత్నం చేసే వారికి మంచి అవకాశాలు. ప్రయాణాలకు అవకాశం, ఆలోచనలు ఫలిస్తాయి,మరిన్ని మంచి ఫలితాలు కొరకు విష్ణు సహస్రనామ పారాయణ మంచిది

## కర్కాటక రాశి

**పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో సంతాన సంబంధ విషయాలలో, నూతన ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ఆలోచనలు చేస్తారు, మానసిక ప్రశాంతత తక్కువ. విద్యార్థులకి అలక్ష్యము తగదు. దూర ప్రయాణానికి, ఉన్నత విద్య కొరకు ప్రయత్నం చేసే వారికి విదేశీ అవకాశాములు. శ్రమ అధికం. కంటి ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండాలి, వృత్తికి సంబంధించిన విషయాలలో, భాగస్వామ్య వ్యవహారాలలో ఉన్నత స్థాయి వ్యక్తుల యొక్క సహకారాన్ని ఆశిస్తారు. ఇతరుల సహకారాన్ని తీసుకునేటప్పుడు వైరాగ్య ధోరణిని వదిలేయాలి. తోబుట్టువులు తో వైరికి దూరంగా ఉండాలి. ఆర్థికపరమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి. వారము చివరిలో దూర ప్రదేశాల నుంచి సమాచారాలు కొంత అందుతుంది. పౌరుషం పెరుగుతుంది ఆకస్మిక విషయాలు, ముఖ్యమైన అంశాలలో ఆలస్యాలు ఆటంకాలు, ఆరోగ్య విషయంలో శ్రద్ధ, ప్రయాణాలలో చికాకులు, అనవసరమైన వ్యయాలు, ఆశించిన అంశాలలో చాలా శ్రమ ఫలితాలు ఇస్తాయి.

## సింహరాశి

**మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము**

వారంప్రారంభంలో గమనించగా. విద్యార్థులు విద్య మీద దృష్టిని కేటాయించాలి. మానసిక ప్రశాంతత కొంత తక్కువగా ఉంటుంది. గృహ వాహన రిపేర్ల కొరకు శ్రద్ధ.స్త్రీ సంతానం అభివృద్ధి. పురుష సంతానం మీద, వారి అలవాట్లు, అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిని కేటాయించాలి. ఉన్నత స్థాయి వ్యక్తులతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో పందెములు, బెట్టింగులు మొదలైన వాటికి దూరంగా ఉండాలి. గవర్నమెంట్ పనులలో ఉన్నత స్థాయి అధికారులు రాజకీయ నాయకుల సహకారాన్ని కోరుకుంటారు. ఉన్నత విద్య కొరకు విదేశీ–యానానికి శ్రమ చేస్తారు. వారం చివరిలో పనులు కొంత వరకు ముందు కదులుతాయి. కుటుంబ సభ్యుల, భాగస్వామి సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. వ్యాపారాన్ని సహకారంతో వృద్ధి చేసుకునే ఆలోచనలు. ప్రశాంతత తక్కువ, పెద్దల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకుంటారు అసంతృప్తి అధికంగా ఉంటుంది వృత్తిపరమైన విషయాల అభివృద్ధి, నూతన పరిచయాలు, వ్యాపార విస్తరణ,

## కన్యారాశి

**ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా దగ్గర ప్రయాణాలకు అవకాశం, ప్రయాణాలలో అధికశ్రమ, తెలీని పరిచయాలలో జాగర్తలు అవసరము. వ్యక్తిగత ఆరోగ్య విషయంలో, అధికఖర్చులు, ముఖ్య వ్యవహారాలలో శక్తి సామర్థ్యాలను పెంచుకుంటూ ముందుకు వెళ్ళడానికి కృషి చేస్తారు. వృత్తిపరమైన చికాకులు, ముఖ్యముగా కుటుంబ వ్యవహారాలు ఊహించని ఇబ్బందులను పెంచుతాయి.వారం మధ్యలో డ్రైవింగ్ చేసేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, వాహనమునకు సంబంధించిన ఇబ్బందులు, అధికం. గృహ వాతావరణం అసౌకర్యం, ప్రశాంతత తక్కువగా ఉంటుంది. వృత్తిపరమైన విషయాలలో ముఖ్యంగా సమయాలు అనవసర గందరగోళం. తలనొప్పి, కంటికి సంబంధించిన అనారోగ్యాలు, నిర్లక్ష్యం చేయరాదు. ఆరోగ్య, వాహన విషయాలు జాగ్రత్త. జ్ఞాపక శక్తి తగ్గుతుంది. వృత్తిపరంగా అనవసర వ్యక్తుల జోక్యం చికాకును సృష్టిస్తుంది. ఆరోగ్య ఆహార శ్రద్ధ చాలా అవసరం. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి.

## తులారాశి

**చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా జీవిత భాగస్వామితో, కుటుంబములోని సభ్యులతో అనవసర వాదనలకు దూరంగా ఉండాలి, ఆర్థిక విషయాలలో ఆటంకాలు, వాగ్దానాలు నిలుపుకోవడంలో ఇబ్బందులు, అనవసర ఖర్చులు కుటుంబ వ్యవహారాల్లో చికాకులను పెంచుతాయి.వ్యాపార వ్యవహారములలో, స్నేహ సంబంధాలలో తగిన జాగ్రత్తలు అవసరం. వారం మధ్యలో పౌరుషం పెరుగుతుంది నాయకత్వ లక్షణాల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. వ్యక్తుల సహకారాన్ని పొందుతారు. నూతన గృహ వాహనములకు, రుణముల కొరకు ప్రయత్నాలుచేస్తారు. వారాంతంలోపూర్వ రుణములు చెల్లిస్తారు. మానసిక ప్రశాంతత తనే పెంచుకోవాలి. విందు వినోదాల్లో పాల్గొంటారు, సంతానము అభివృద్ధి కొరకు, ఇన్వెస్ట్మెంట్స్ కొరకు ప్రణాళికలు అధిక ఖర్చులు నియంత్రణ అవసరం కుటుంబ స్త్రీల సహకారాన్ని పొందుతారు. మంచి ఫలితాల కొరకు దత్తాత్రేయుని ఆరాధన మంచిది

## వృశ్చిక రాశి

**విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు జ్యేష్ఠ 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా జీవిత భాగస్వామి సహకరిస్తారు. ఉల్లాసంగా ఉత్సాహంగా కొత్త పనులు మొదలు పెడతారు భాగస్వామి వ్యవహారాల మీద దృష్టి సారిస్తారు. . మానసిక ప్రశాంతతను పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తారు, అనవసర ఖర్చులను కొంత మేర నియంత్రించు కోగలుగుతారు. ఆరోగ్య విషయంలో ఖర్చులు. రహస్య శత్రువుల విషయంలో జాగ్రత్తలు అవసరం, బాతృ వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో కుటుంబ వ్యవహారాలలో, ఆర్థిక విషయాల లో అనవసర వ్యక్తుల ప్రమేయాన్ని అధిగమించడానికి ప్రయత్నం చేస్తారు. భాగస్వామి కుటుంబ సభ్యులతో అభిప్రాయ బేధాలుకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక అనారోగ్యాలను అధిగమించాలి అన్న విధానాల్లో శ్రద్ధ తీసుకుంటారు. వారం చివరిలోనూతన వాహన కొనుగోలు కొరకు, భాగస్వామికి బహుమానాల కొరకు వెచ్చిస్తారు. ధైర్యంగా సాహసంగా ముందుకు వేడతారు, కానీ ప్రతి విషయంలో బంధుమిత్రులతో మాట్లాడేటప్పుడు ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి.

## ధనస్సు రాశి

**మూలా 1,2,3,4 పాదములు - పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము**

వారం ప్రారంభంలో ఫలితములు గమనించగాసంతాన ఆరోగ్య సంబంధమైన, పెట్టుబడులు విషయాలలో, కొంత చికాకులు. ఉద్వేగాల అధికంగా ఉంట యి.ఆర్థిక ఖర్చులు నియంత్రించు కోవడానికి ప్రయత్నం చేస్తారు, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. సమయానికి ఆహార స్వీకరణ విశ్రాంతి అవసరం, వృత్తిపరమైన ప్రయాణములు. జీవిత భాగస్వామి తోను వారి యొక్క బంధువులతో మాట్లాడేటప్పుడు, అనవసర అపార్ధములకు లోను కాకుండా జాగ్రత్తలు అవసరం. పౌరుషం నాయకత్వ లక్షణాలు ఆదిపత్య ధోరణిని విడనాడాలి. చిన్న చిన్న విషయాలకి కలహములు, అపార్థములు ఏర్పడే అవకాశం ఉన్నరిత్య జాగ్రత్తలు అవసరం.మధ్యలో వాతావరణం అనుకూలంగా ఉంటుంది, ముఖ్యంగా తోబుట్టులతో, భాగస్వామితో అనవసర అపార్థములు తగ్గుతాయి ప్రయాణములు చేయనప్పుడు, ముఖ్యంగా డ్రైవింగ్ సందర్భాలలో విష్ణు: గరుడ వాహన అనే శ్లోకాన్ని పట్టించడం మేలు. వారం చివరిలో షాపింగులు, విందు వినోదాల్లో పాల్గొంటారు.

## మకరరాశి

**ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు**

వారం ప్రారంభంలో ఫలితాంశములను గమనించగా లాభ చంద్ర సంచారముచే సృజనాత్మకత పెరుగుతుంది పెరుగుతుంది, షాపింగులు విందు వినోదాలు, మంచి ఖర్చులు ఆనందాన్ని ఇస్తాయి. ఎదురుచూస్తున్న వర్తమానాలు దూర ప్రదేశాల నుంచి అందుకుంటారు సంతానముతో అనుబంధము అనుకూలత, ఒక వార్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. సంతానం నుంచి బహుమతులు అందుకుంటారు, గృహ వాహన, తల్లి ఆరోగ్యం, వ్యవసాయ సంబంధం అంశాలు కొంత అసౌకర్యం, మానసిక ప్రశాంతత తక్కువగా ఉంటుంది. ఆరోగ్యం మీద శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు విద్య మీద దృష్టి అవసరం. వారం మధ్యలో అనవసర ఖర్చులు, వాగ్వాదములకు దూరంగా ఉండాలి. దీర్ఘకాలిక పెట్టుబడుల కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యము తగదు, వారం చివరిలో,ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉంటాయి. మాటలతో పనులు సాధించుకుంటారు. ప్రణాళికలని అమలు చేసుకుంటూ ముందుకు వెళతారు

## కుంభ రాశి

**ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు పూర్వాభాద్ర 1,2,3 పాదములు**

వారం ప్రారంభంలోఉన్నత స్థాయి వ్యక్తులతో ఆశించిన విషయాలలో, ముఖ్యంగా గవర్నమెంట్ సంబంధించిన పనులలో సామాన్య ఫలితాలు నూతన వాహనాలు, గృహములు సంబంధించిన అంశముల మీద విస్తృతంగా దృష్టి సారిస్తారు. వృత్తిపరమైన విషయాల మీద ఎక్కువ శ్రద్ధ తీసుకుంటారు గృహ వాతావరణం, వాహన సంబంధ విషయాలు కొంత అసౌకర్యంగా ఉంటుంది. గురువులు పెద్దలు ఆశీర్వచనాలు, ఉన్నత విద్య కొరకు విదేశీ ప్రయాణాలకి కొంత అవకాశములు. ఆర్థిక సంబంధమైన విషయాలు అనుకూలంగా ఉంటాయి, ముఖ్యంగా విదేశాలలో ఉండే తోబుట్టువులు, స్నేహితులు సహకారం కూడా అందుకుంటారు. వారం చివర్లో విద్యార్థులకు విద్యాసంబంధమైన విషయం మీద దృష్టి సారించాలి. వృత్తికి సంబంధమైన విషయాలలో ఆకస్మిక ఖర్చులు, ప్రయాణాలు చికాకులు ఇబ్బంది కలిగిస్తాయి. వాహనాల నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దైర్య సాహసాలు, నిర్ణయసామర్థ్యం మెరుగు

## మీన రాశి

**పూర్వాభాద్ర 4వ పాదము - ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు**

వారం ప్రారంభంఆర్థిక అంశాలలో తగిన విధంగా ఆచితూచి వ్యవహరించాలి గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో, వృత్తికి సంబంధించిన విషయాలలో ప్రయాణాలకు అవకాశం. మాటలు విషయంలో కుటుంబ వ్యవహారాలలో, బాధ్యతలు పెరుగుతాయి. సహకార లబ్ధి, ఆశించిన ఫలితాలు పొందుతారు ఆర్థిక విషయాలు అనుకూలం, ఎంతగానో ఎదురు చూస్తున్న విషయాలలో దూర ప్రదేశము నుంచి ఆసక్తికరమైన సమాచారాన్ని అందుకుంటారు. కుటుంబ సభ్యుల యొక్క ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకుంటారు. అలవాట్లకి కూడ దూరం మంచిది.ఆకస్మిక చికాకులు ఇబ్బంది పెట్టే విధానం. అనవసరమైన ఖర్చు.ముఖ్యంగా శ్రమ అధికంగా ఉంటుంది, ఒత్తిడి, బంధు వర్గంతో విభేదాలకు దూరంగా ఉండాలి. మరిన్ని మంచి ఫలితములు కొరకు గణేష్ ఆరాధన, దేవాలయ సందర్శన మంచిది



నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

# డా. ఈడ్పుగంటి పద్మజారాణి

9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com



